విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 10 జనవరి 2025 8 పేజీలు

నేడు గుంటూరుకు సీఎం చంద్రబాబు

-12వ నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవానికి హాజరు
-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరం స్తంభాలగరవులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో ఈ నెల 10న జరిగే 12వ నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులులతో కలసి పరిశీలించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరుకానున్న నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లు, తాగునీటి ఏర్పాటు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు -మిగతా 2 లో ...

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చైతన్య, వలి -3లో..

టీటీడీ వేద పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య-3లో..

కంకిపాడులో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

2

నేడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

జయప్రదం చేయండి : సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయాల వద్ద చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. పెదకాకాని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో -మిగతా 2 లో ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద ప్రాపర్టీ షో
12వ నారెడ్కో ప్రాపర్టీ షో
నవ్యాంధ్ర రూపకర్త, గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
గొప్ప ప్రారంభం
తేదీ : 10 జనవరి 2025, సమయం : ఉదయం 10.00 గంటలకు
వేదిక : చేబ్రోలు హనుమయ్య కంపెనీ, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

NAREDCO
CAPITAL ZONE, GUNTUR

ప్రవేశం ఉచితం

greenfmcadvertising.com

PLATINUM SPONSORS
SLV Group
AADITRI CREATING LIFESTYLE
SILVER SPONSORS
Lotus Infra

ప్రాపర్టీ షోకు విచ్చేయండి
ప్రతి రోజూ లక్కీ డ్రాలో
బహుమతులు గెలుచుకోండి.

SCAN FOR LIVE UPDATES
www.apnaredco.com
Follow us: /apnaredco
Contact: 97000 43442

(మొదటి పేజీ తరువాయి)

నేడు గుంటూరుకు సీఎం చంద్రబాబు

సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ(క్రైమ్) సుప్రజా, వెస్ట్ డీఎస్పీ బి.మెహర్ జయరాం ప్రసాద్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ఈఈ విశ్వనాథ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి, జీఎంసీ అదనపు కమిషనర్ ఓబులేశు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్డీ నాగమల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృత, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ నగేష్, నరెడ్కో ప్రాపర్టీ షో చైర్మన్ గద్దె తిరుపతిరావు, ప్రెసిడెంట్ నాగవంశీ తదితరులు పాల్గొన్నారు.

నేడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని తహశీల్థార్ కార్యాలయాల వద్ద అర్జీదారులతో అర్జీలు ఇప్పించే కార్యక్రమం నిర్వహించబోతున్నామని, అందులో భాగంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో, మండలాల్లో, నగరాల్లో అన్ని జిల్లాలో తాలూకా కార్యాలయాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని వారన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు ఆర్థిక సాయం చేస్తానని చెప్పారని, కానీ ఎన్నోరెట్లు పెరిగిన ధరల రీత్యా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, చంద్రబాబు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన లబ్ధిదారులను సమీకరించి తాలూకా కార్యాలయాల వద్ద అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇల్లులేని నిరుపేదలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల తహశీల్దార్ కేంద్రాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న అధికారులకు అర్జీలు ఇచ్చే కార్యక్రమంలో అర్హులైన ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

విశాలాంధ్ర-ఉయ్యూరు: కంకిపాడులోని నియోజకవర్గ సీపీఐ కార్యాలయంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జరగనున్నాయని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం పోస్టరును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ప్రజా ఉద్యమాలు చేసి, పేదల పక్షాన నిలబడి, ప్రజల్లో సీపీఐ బలంగా ముద్ర వేసుకుందని ఆయన అన్నారు. 99 వసంతాలు పూర్తి చేసుకుని 100వ వసంతంలోకి అడుగు పెట్టడం హర్షణీయమని, పోరాటాలే ఊపిరిగా సీపీఐ ప్రత్యేక అనుబంధం వేసుకుందని సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి తాతయ్య అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నేత వెలగపూడి ఆజాద్, నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, సీనియర్ నేతలు మిక్కిలినేని రాధాకృష్ణారావు, పోతురాజు నాగేశ్వరరావు, యలమంచిలి వెంకటేశ్వరరావు, బాలస్వామి, బండి వెంకటరత్నం, పాశం రవికుమార్, ఇజ్రాయిల్, పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు మన కట్టుబొట్టు నేర్పించడం ద్వారా మన తెలుగు సంప్రదాయాల పట్ల వారికి ఉన్నతమైన అభిప్రాయాలు ఏర్పడతాయన్నారు. దీనికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలన్నారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో రామకృష్ణ పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

సంస్కృతి సంప్రదాయాల ఆనవాళ్లే పండుగలు

విశాలాంధ్ర-రెంటచింతల: స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల, ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయా పాఠశాలల కరస్పాండెంట్ రెవ. ఫాదర్ పీటర్ పాపయ్య, డైరెక్టర్ ఏరువ ఫాతిమామర్రెడ్డి అన్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు పండుగ సంస్కృతిలో భాగమైన పతంగుల పండుగను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో రంగవల్లులలో పాటు పతంగులు కూడా ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు.

12న 'కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్' ఉపకారవేతనాలు

ట్రస్ట్ చైర్మన్ ఇ.వి నారాయణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతన ప్రదానోత్సవం ఈ నెల 12వ తేదీ గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో నిర్వహిస్తున్నట్లు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో గురువారం ముఖ్య అతిథిగా జస్టిస్ అమర్నాథ్ గౌడ్, విశిష్ట అతిథులుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి పడమటి సుందర్ కుమార్, విశ్రాంత డీజిపి అత్తిలి సుధాకర్, విశ్రాంతి ఐజి జక్కంశెట్టి సత్యనారాయణ, టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐఆర్ఎస్ అధికారులు సూదగాని రవిశంకర్ నారాయణ, ముల్లపూడి సమత, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉప్పాల వెంకట్రామయ్య, గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జెట్టి శివరాం ప్రసాద్, ప్రముఖ ఆడిటర్ నండూరి ఆనందకృష్ణ పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తిరుపతి తొక్కిసలాట ఘటనకు బాధ్యులైప టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ఈఓను కూడా సస్పెండ్ చేసి ఆయనపై చట్టపరమైన చర్యలకు ఆదేశించాలన్నారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయొద్దని సీఎం చంద్రబాబు ఎందుకు అడలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు..రైల్వే డివిజన్‌ను ఒరిస్సాకు తరలిస్తూ జోన్‌ను ప్రకటించి మోసం చేయటంపై చంద్రబాబు ప్రదాని మోడీని ఎందుకు అడగలేకపోయారని ధ్వజమెత్తారు. ప్రధాని మోడీకి చంద్రబాబు కూటమి బానిసలం అంటూ నిరూపించుకోవటానికి విశాఖ వేదిక సాక్ష్యంగా నిలిచిందని విమర్శించారు.

'పది' విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో పదవతరగతి అభ్యసిస్తున్న 117 మంది విద్యార్థులకు గురువారం ఉచితంగా అఖిల్ కలాం థెరిస్సా సేవా సోసైటి స్థాపకురాలు చందోలు నాగవాణి న్యూ మోడల్ స్తడి మెటీరియల్ పంపిణి చేసారు. ఈ సందర్బంగా నాగవాణి మాట్లాడుతు. పేదరికం జయించడానికీ ఆయుధం విద్య ఒక్కటే అని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు హవిలా, ఉప ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు ఆనంద్ ,అరవింద్. యు టి ఫ్ ట్రెజరర్ రవి మాట్లాడుతూ. సీనియర్ ఉపాధ్యాయులు ఈ మెటీరియల్ తయారు చేశారని, గతంలో చాలా మంచి ఫలితాలు వస్తున్నవని తెలిపారు.

దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-దాచేపల్లి: పిడుగురాళ్ల రోటరీ క్లబ్, బ్రాహ్మణపల్లి గీతిక సీబీఎస్ఈ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రీడా పోటీల్లో నడికూడి దుర్గా పబ్లిక్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కబడ్డీ, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ తదితర ఆటల్లో రాణించి విజేతలుగా నిలిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొంది బహుమతులు అందుకున్నారు. దాంతో వారందరినీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, గామాలపాడు సాగర్ సిమెంట్స్ మేనేజ్మెంట్ అభినందించారు.

పురుగుమందు తాగి మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు: జల్లాపురం గ్రామానికి చెందిన పాడిబండ్ల కిషోర్ రాజు (32) కుటుంబాల కలహాలతో పురుగుమందు సేవించి మృతి చెందినట్లు పెదకూరపాడు ఎస్సై గిరిబాబు తెలిపారు. కిషోర్ మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక లయన్స్ మాంటిస్సోరి ఉన్నత పాఠశాల (సిబిఎస్ఇ), అశోక ఉన్నత పాఠసాల, పెదనందిపాడు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ మాంటిస్సోరి విద్యార్థులు ఎడ్లబండి, హరిదాసులతో ఊరేగింపు నిర్వహించి గ్రామంలో సందడిగా చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గాలిపటాలు ఎగురవేసి, చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. అశోక పాఠశాలలో ఎంఈఓ ముద్దన శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు భోగి పళ్ళు పోసి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు.

టీటీడీ బోర్డు రద్దు చేయాలి : గోపిరెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: కలియుగ దైవం వెంకటేష్ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన టీటీడీ బోర్డును వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి సంఘటనపై డాక్టర్ గోపిరెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తమకు అనుకూలమైన ఛానల్ యజమానికి ప్రతిష్టాత్మకమైన టీటీడీ బోర్డు చైర్మన్ పదవిని ఇవ్వటమే ఈ సంఘటన కారణమని అన్నారు. టీవీ ఛానల్ యజమానికి టీటీడీ బోర్డు నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై ఏమి అవగాహన ఉంటుందని ప్రశ్నించారు. ఇదే సంఘటన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో జరిగి ఉంటే కూటమి నాయకులు అన్య మతం పేరుతో దుమ్మెత్తి పోసే వారిని అన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన చింతలపూడి వీరాంజనేయలుకు రూ.1,21,026, బొడ్డు కనకదుర్గకు రూ.32,001, మరీదు పద్మకు రూ.1,06,162, బొయిన చీరంజివికి రూ.76,049, గంధం సునీతకు రూ.35,569ల విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, గడ్డం మురళీకృష్ణ, తోటకూర ప్రవీణ్, బొడ్డు మహేంద్ర, కొవ్వూరి సురేష్, మేకల వాసు, బొడ్డు సాంబశివరావు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వహించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సచివాలయ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో భాధ్యతతో విధులు నిర్వహించాలని, రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలి దశలోనే అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. స్థానిక కోబాల్ట్ పేట, పట్టాభిపురం, తారకరామ నగర్ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే పారిశుధ్యం, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా సమస్యలపై సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా భాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు సచివాలయ పరిధిలో ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలిదశలోనే అడ్డుకోవాలని స్పష్టంచేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనులను నేరుగా పరిశీలించిన తదుపరే బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామన్నారు. ఇంజినీరింగ్ అధికారులు నూతన రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనల్లో తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్ రోడ్, డ్రైన్లు, ఉండేలా చూడాలన్నారు. తారకరామ నగర్ రోడ్ విస్తరణ పనులకు ఆర్డీపీని వేగంగా సిద్ధం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డీఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, ఏసీపీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో అదనపు జిల్లా న్యాయస్థానంను ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి, గుంటూరు జిల్లా పోర్టు పోలియో న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావును సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానంలో గౌరవ పూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాలతో కూడిన అల్పాహారాన్ని పంపిణీ చేసినట్లు ప్రవాస భారతీయుడు మాగులూరి ఫౌండేషన్ ఎండీ భానుప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, చైతన్య, కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాదు, నాదెండ్ల కల్పన తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో ప్రారంభించిన సోలార్ కార్యాలయం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, చెంచుపేటలో యస్.కె.సి. ఎంటర్‌ప్రైజెస్ వారి సన్‌ఫవర్ సోలార్ టెక్నాలజీస్ & సొల్యూషన్స్ కార్యాలయంను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వంచే అందిస్తున్న పి.యం. సూర్యఘర్ యోజనా పథకం రాష్ట్ర ప్రజలందరూ వినియోగించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారని, ఈ సబ్సీడి పథకం ఎస్.కె.సి. ఎంటర్‌ప్రైజెస్‌తో ప్రజలు ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో చెర్రిష్ సంస్థ అధినేత్రి పెమ్మసాని శైలజా, యస్.కె.సి. ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్స్ ఎ.కృష్ణచైతన్య, సయ్యద్ సాబిర్ అలి, ఖుద్దూస్, నాసర్, రాంబాబు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **THARIGOPULA RAVI** (Old Name), S/o. (Late) **Tharigopula Sanjeeva Rao**, Resident of Door No:7-20-122, Sarada Colony 6th Lane, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **REDDY RAVI** S/o. (Late) **Reddy Ganga Raju** (New Name). Hereafter my name is known as **REDDY RAVI** S/o. (Late) **Reddy Ganga Raju**(New Name).

టీటీడీ వేద పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్ప కొండ దిగువన టీటీడీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం పాఠశాలలో నాలుగో సంవత్సరం ఆగమం చదువుతున్న కుందుర్తి సాయి శివ సూరజ్ (16) బుధవారం రాత్రి తాము బస చేస్తున్న పాఠశాలలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన శివ, ఛాయా కుమారిల కుమారుడు సాయి శివ సూరజ్ గత నాలుగేళ్లుగా కోటప్పకొండ లోని వేద పాఠశాలలో వేద విద్యను అభ్యసిస్తున్నాడు. ప్రిన్సిపాల్ కోట కృష్ణమూర్తి సమాచారం మేరకు తల్లిదండ్రులు గురువారం కోటప్పకొండకు చేరుకున్నారు. నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీలో విగత జీవిగా ఉన్న తమ కుమారుని చూసి బోరున విలపించారు. మృతదేహాన్ని తమ గ్రామానికి తీసుకెళ్లారు. నరసరావుపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూరజ్ మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

కోటప్పకొండలోని టీటీడీ వేద పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి సూరజ్ ఆత్మహత్య విచారకరమని, విద్యార్థి ఆత్మహత్యపై చట్టపరమైన విచారణ జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు అన్నారు. ఒకవైపు తిరుపతిలో తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని, ఇంతలోనే కోటప్పకొండ టిటిడి పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవటం ఎంతో బాధ కలిగించిందని ఎమ్మెల్యే అరవింద్ బాబు అన్నారు. మృతుడు సూరజ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

విద్యార్థి మృతికి ప్రిన్సిపాల్ కారణం : గోపిరెడ్డి

కోటప్పకొండ లోని వేద పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సాయి శివ సూరజ్ ఆత్మహత్యకు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి కారణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. విద్యార్థి ఆత్మహత్య కేసును పోలీసులు నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, మృతుడి తల్లిదండ్రులతో తమ కుమారుడికి మతిస్థిమితం లేదని స్టేట్మెంట్ రికార్డు చేశారని ఆరోపించారు. విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు, స్థానిక జిల్లా కోర్టు జడ్జికి లేఖ రాస్తానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి ఇక్కడకు వచ్చిన నాటినుండి పలు ఆరోపణలు వస్తున్నాయన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-మాచర్ల: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ఏ.ఉదయ భాను, డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరీష్ చంద్ర, గౌరీ, నాగజ్యోతి, శ్రీ లక్ష్మీ రెడ్డి, అంజయ్య నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-మాచర్ల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఈనెల 11న మెగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ గురువారం తెలిపారు. పట్టణంలోని 13 వ వార్డులో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తారన్నారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయని, పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ఒరుగంటి చెన్న కేశవరావు, బత్తుల వీరబ్రహ్మం, బచ్చు రాజ్‌కుమార్, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ భాషా మౌఖిక ఆదేశాల ప్రకారం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అంది బాలచంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొల్లిపర మండల రెవెన్యూ అధికారి గుమ్మడి సిద్ధార్థ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ సహాధ్యక్షులు వంకదార సుబ్బారావు, కార్యదర్శి తిప్పారెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ నూకవరపు శ్రీలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ఉప్పాల రాజేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.వంశీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ బి.కిరణ్, వీఆర్వో షేక్ బాషా, భాస్కర్, ప్రకాష్, కిరణ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడుపై దాడిని ఖండిస్తూ ఆందోళన

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణానికి చెందిన నాగేంద్ర స్వామి గుడి అర్చకుడు నూతలపాటి నాగేశ్వర శర్మను గత మంగళవారం రాత్రి ఓ యువకుడు అకారణంగా దాడి చేసిన నేపథ్యంలో గురువారం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ ఆందోళన నిర్వహించారు. సనాతన ధర్మాన్ని పాటించే బ్రాహ్మణులపై దాడులు చేయటాన్ని వారు ఖండించారు. నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేసి జీబీసీ రోడ్డుపై ధర్నా చేపట్టారు. దాడిని పలువురు బ్రాహ్మణులు ఖండించారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : ఎస్టీయూ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ గురువారం జరిగింది. వినుకొండ మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అడ్డగిరి దుర్గారావు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జి.రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫరుల్లా ముఖ్యఅతిథిగా పాల్గొని స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జఫరుల్లా మాట్లాడుతూ దాతల సహకారంతో పంపిణీ చేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు సమగ్రంగా అధ్యయనం చేసి పదవ తరగతి ఉన్నత పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. అలాగే విద్యార్థుల ఉన్నతి కోసం దాతలు ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల డైరెక్టర్ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమంత్ కుమార్, ఎంఈకే నాయక్, బి.నాగేశ్వరరావు, నాగరాజు, హరికృష్ణ, బి.అబ్దుల్ సత్తార్, మేరీ, సూరి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న సినిమాలకు అవకాశం : దిలీప్‌రాజా

విశాలాంధ్ర-తెనాలి : చిన్న సినిమాలు విడుదలకు నోచుకుంటాయని మా-ఏపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. తెలంగాణలో ఆగష్టు 2 నుండి థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు థియేటర్లలో పర్సంటేజ్ పద్ధతి ఆచరణలోకి వచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే పద్ధతి అమలు చేయాలని మా-ఏపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్‌రాజా కోరారు. మా-ఏపీ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాదిరిగా థియేటర్లకు అద్దె చెల్లించకుండా పర్సంటేజ్ పద్ధతి వలన చిన్న సినిమా నిర్మాతలకు ఎంతో ఉపయోగమన్నారు. సమావేశంలో సహాయ దర్శకుడు నరేష్ దోనే, మణివరన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ప్రాంతాలు శుభ్రంగా ఉంచుదాం : కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని ప్రార్థనా స్థలాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్యం చేయాలని ప్రత్యేక పర్వదినాలలో నిశిత దృష్టితో చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు సూచన మేరకు హిందువులకు పవిత్రమైన పర్వదినంగా భావించే ఉత్తరాయణ పుణ్యకాల ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ముఖ్యంగా విష్ణు పంచాయతనం పాటించు వారు వైష్ణవ దేవాలయాల సందర్శన చేయటం రివాజు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణములోని పురాతనమైన నృసింహ దేవాలయ ప్రాంగణాన్ని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ పరిశీలించారు. దేవాలయంలో ఏర్పాట్లను పారిశుద్ధ్యం తదితర అంశాలపై అక్కడి సేవకులతో తెలుసుకున్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్యం చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ కోరారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడికొండ : సీసీ రోడ్లకు స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. మండల నిధులు రూ.34 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైతే ఎంపీ ఎమ్మెల్యే నిధుల నుంచి అధిక మొత్తంలో ఖర్చు చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎస్ఆర్ఎస్ రెయిన్‌బో'లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుచేసేలా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక ప్రత్తిపాడులోని ఎస్ఆర్ఎస్ రెయిన్‌బో స్కూలులో స్కూల్ చైర్మన్ చిన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, టీచర్స్ క్లాస్ రూమ్‌లో పుస్తకాలను చూస్తూ పాఠాలు చెప్పకూడదని ముందుగానే నాలుగు గంటలు స్టడీ చేసి వారికి చదువు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చిన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల కష్టాన్ని ఇష్టంగా మార్చుకోండి : సత్యనారాయణ

విశాలాంధ్ర-చాపల్లి: ప్రతి ఒక్కరూ తమ కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని చదివి జీవితంలో రాణించాలని విద్యార్థులకు సీపీఐ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ మార్చిలో జరిగే పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. మంచి మార్కులు, ఫలితాలు సాధించి కళాశాలకు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. 900 లకు పైగా మార్కులు సాధించే విద్యార్థులకు తలా రూ 5 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని ప్రకటించారు. సీపీఐ సీనియర్ నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన రూ 50 వేల నగదు బహుమతి ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో బాగా చదువుకొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాణించిన విద్యార్థులు షేక్ షాహీనా, తరుణి, సాయికుమార్, లక్ష్మీ నారాయణ, చాంద్ సా బుడే తదితరులకు తలా రూ 5 వేల చొప్పున ఆరుగురికి రూ 30 వేలు ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పెరుమాళ్ళ శివన్నారాయణ, తెలనాకుల రామ్మూర్తి , దేవర శెట్టి రోజా నాగేశ్వరరావు, తెలనాకుల కాశీ విశ్వనాథం, ఆలేటి పూర్ణచంద్రరావు, అధ్యాపకులు జ్వాలాంబ, వెంకటరెడ్డి, నరసింహారావు, రవికుమార్, స్వాతి, ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, వాసు, కోటేశ్వరీ, రవి, నర్మద మాట్లాడారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చైతన్య, వలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జంగాల చైతన్య, షేక్ వలి ఎన్నికయ్యారు. ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా 21వ మహాసభల సందర్భంగా 2వ రోజు గురువారం గుంటూరులో జరిగిన ప్రతినిధుల సభలో వీరిని ఎన్నుకున్నారు. అమరావతిని ఫ్రీజ్ జోన్‌గా ప్రకటించి రాజధాని ప్రాంతంలో భర్తీ చేసే ఉద్యోగాలలో 26 జిల్లాల నిరుద్యోగ యువతకు అవకాశం ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడంతోపాటుగా కడప స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి స్థానిక యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గుంటూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి స్థానిక వనరుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు 80 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 3.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టాలని, మెగా డీఎస్సీ ప్రకటించి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ఎటువంటి ఆంక్షలు లేకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించారు.

నేడు పిడుగురాళ్లలో డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోలో 10వ తేదీ శుక్రవారం డయల్ డి.ఎం కార్యక్రమం జరుగనున్నట్లు డిపో మేనేజర్ బి కోటేశ్వరనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఏర్పాటు చేశామని, డిపో పరిధిలోని గ్రామాల నుంచి ప్రయాణికులు, ప్రజలు సమస్యలపై డయల్ యువర్ డి ఎం కార్యక్రమానికి 9959225430ను సంప్రదించాలని డి ఎం కోటేశ్వరనాయక్ తెలిపారు.

CHANGE OF NAME

I, Harit Vimalkumar Ratanpara (Old Name), S/o. Ratanpara Vimalkumar Vallabhdas R/O- # 3-173/6/7, B2, Harsha Elite, Pathur Road, Kunchenapalli, Tadepalli Mandal, Guntur District-522501, Andhra Pradesh. I Changed my name to **Harit Vimal Ratanpara** (New Name) Hence forth I will be known as **HARIT VIMAL RATANPARA**

CHANGE OF NAME

I Pabbati Venkata Kumar Babu, S/o.Mr. Pabbati Krishna, R/o. 84-14-1077/B, 5th Lane, Srininivasarao Pet, behind Jyothirmayi Constructions, Guntur have Changed my Name to "Pabbathi Venkata Ramkumar, S/o.Mr.Pabbathi Krishna" hereafter I henceforth be known as Pabbathi Venkata Ramkumar, S/o. Mr.Pabbathi Krishna for the all purposes. Pabbathi Venkata Ramkumar, Aadhar No.342457383454

నేడు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు అందచేద్దాం

పేదలకు కోట మాల్యాద్రి పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు అందజేద్దామని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలోని అర్హులైన పేదలు శంకర్ విలాస్ సెంటర్‌కు చేరుకోవాలని చెప్పారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పట్టణంలోని నిరుపేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని నిరుపేదలకు మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకొచ్చి ఏడు నెలలు గడిచిన ఆ హామీ నెరవేరలేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఇప్పటికే లబ్ధిదారుల చేత సచివాలయాలలో అర్జీలు అందజేయడం జరిగిందని గుర్తుచేశారు. దానిలో భాగంగా 10వ తేదీన తహశీల్దార్ కార్యాలయాలలో కూడా అర్జీలు అందజేద్దామని అర్హులైన పేదలకు పిలుపునిచ్చారు. శంకర విలాస్ సెంటర్‌కి చేరుకుని ప్రదర్శనగా గుంటూరు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు అందజేయాలని, దీనికి పెద్దఎత్తున నగరంలోని పేదలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్, చల్లా మరియదాసు, మంగా శ్రీనివాసరావు, నాయకులు జంగాల చైతన్య, కూరాకుల రాంప్రసాద్, బీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇళ్ల స్థలాలకు అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 10వ తేదీన ఇంటి స్థలం, ఇల్లు లేని నిరుపేదల నుండి సీపీఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలం మంజూరుకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతున్న శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యాన అర్జీలను స్వీకరిస్తున్నట్లు, పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు గురువారం తెలిపారు. బాబురావు మాట్లాడుతూ అర్జీ దారులు ముందుగా రైల్వే స్టేషన్ రోడ్డులోని సీపీఐ కార్యాలయానికి హాజరుకావాలని, అర్జీలతో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దాఖలు చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ & వర్కర్స్ యూనియన్ 8వ మహాసభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌కు ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని, వాహన మిత్ర విడుదల చేయాలని, జీఓ 21, 31లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) 8వ మహాసభ జరుగనున్నట్లు యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాసులు తెలిపారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి హాజరౌతారని తెలిపారు. గుంటూరు నగరంలో ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎండీ బాబర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా నిర్మల ప్లే ఆఫ్స్ 2025

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 12వ తేదీ వివేకానంద జయంతి సందర్భంగా నిర్మల ఫార్మసీ కళాశాలలో నిర్మల ప్లే ఆఫ్ 2025 రెండవ రోజు గురువారం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ యువజనోత్సవాలు నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎంఎస్ఎస్), కళాశాల వివిధ విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాలలో బుక్ హంటింగ్, త్రో బాల్, షటిల్, ఖో-ఖో, షాట్ పుట్, ఫోటో బూత్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య సమన్వయకర్తగా నిర్మల ప్లే ఆఫ్స్ 2025 కోఆర్డినేటర్ డాక్టర్ కె.సౌజన్య వ్యవహరించారు. కో-కార్డినేటర్లుగా ఆర్.రత్న మంజుల, వి.జోజి బాబు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, కళాశాల విభాగాధిపతులు డాక్టర్ హరేకృష్ణరాయ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ షేక్ ఆశా బేగం, డాక్టర్ జి.స్వప్న, డాక్టర్ షేక్ అలీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖ నరేష్ బాబు, డాక్టర్ ఆర్.నరసింహనాయక్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మాథమెటిక్స్‌లో సుజనశ్రీకి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో ఉన్న మ్యాథమెటిక్స్ విభాగంలో పరిశోధన చేసినందుకు తొట్టెంపూడి సుజనశ్రీకు పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. డాక్టర్ కె.గంగాధర్ పరిశోధన పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆన్ థెర్మల్లి రేడియేటెడ్ నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్ ఫ్లోస్ త్రు డిఫరెంట్ జియో మెట్రిక్స్ అనే అంశంపై సృజనశ్రీ పరిశోధన పత్రం సమర్పించారు.

తిరుపతి తొక్కిసలాట ఘటనపై లోతైన విచారణ చేపట్టాలి : తాళ్లూరి బాబురావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: తిరుపతి శ్రీహరి వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తుల మృతిపై ప్రభుత్వం లోతైన విచారణ జరపాలని, దీనిపైన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని సీపీఐ నియోజవర్గ ఇన్చార్జి, కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తొక్కిసలాటకు క్యూలైన్ల వద్ద సిబ్బంది ఓవరాక్షన్ కారణమని భక్తులు తెలుపుతున్నారని వెల్లడించారు. బాధిత కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్నారు.

పల్నాడు అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-వినుకొండ : పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలోకి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తీసుకువెళ్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్ అన్నారు. గురువారం ఆయన ఎంపీ లావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వెనుకబడిన పల్నాడు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు దావుపల్లి-నాగార్జున సాగర్, కొండమోడు-పేరేచర్ల నేషనల్ హైవేలను తీసుకురావడంలో ఎంపీ కృషి ఎనలేనిదన్నారు.

నిదానంపాటి అమ్మవారి హుండీ ఆదాయం రూ.17,37,135

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానం పాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన లెక్కించగా రూ.17,37,135లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహాధికారి, అసిస్టెంట్ కమిషనర్ పి.సైదమ్మ బాయి తెలిపారు. 50 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుండీల్లో సమర్పించుకున్నారు. గురువారం ఆలయ ముఖ మండపంలో పర్యవేక్షణాధికారిగా పేటన్నెగండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సిహెచ్ శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కింపులో బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో ఆయా దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మిక గురువులు పరుచూరి శ్రీనివాసచార్యులు, శ్రీపతి బాలకృష్ణ చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మహావిష్ణు ఉత్తర ద్వార దర్శనం ఎవరైతే దర్శనం చేసుకుంటారో వారికి పాడి పరిశ్రమ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని, స్వర్గ లోకం ప్రాప్తి కలుగజేస్తాయని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని మహా విష్ణు కృపకు పాత్రులు కావాలని కోరారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ రూపొందించిన టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్ భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో గురువారం విద్యార్ధిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి కె లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం విద్యార్థిని విద్యార్థుల కోసం సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం మంచి కార్యక్రమము అన్నారు. 152 పేజీల ఈ స్టడీ మెటీరియల్ అన్ని సబ్జెక్టులకు సంబంధించి ఉన్నందున విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సబ్జెక్టు నిపుణులతో మెటీరియల్ రూపొందించడం కోసం జరిగిందని అన్నారు. రాష్ట్ర సంఘం విద్యార్థులు సంక్షేమం కోసం రూపొందించిందని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని పాఠశాల పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తున్నది అన్నారు. గతంలో మున్సిపల్ పాఠశాలలు అడిగి పిల్లలకి నోట్ బుక్స్ పలకలు పంచడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఐజి హై స్కూల్ హెచ్ఎం జీవి రామణారావు, ఎస్టీయూ ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్లన జయప్రకాష్, తస్నీరు అనురాధ, కోట వేదమణి, పి సాగర్ బాబు ఎంసిహెచ్ వెంకట స్వామి, అట్లూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గీతాంజలి'లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్ వారు కారంపూడి రోడ్డు లోని గీతాంజలి గ్రౌండ్స్ నందు మన ఊరు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు వేల మంది చిన్నారులతో ఈ సంబరాలను నిర్వహించగా గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వై శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు సంక్రాంతి శుభాకాంక్షలు అందించారు. మన తెలుగు పండుగలలో సంక్రాంతి ఎంతో ముఖ్యమైనదని మరి ముఖ్యంగా రైతులకు ఎంతో ఇష్టమైన పండుగని అట్టి పండగ యొక్క విశిష్టత ఈనాటి చిన్నారులకు ఎక్కువ మందికి తెలియదని, కావున ఈతరం చిన్నారులు ఆ పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలనే సదుద్దేశంతో ఈ సంబరాలు నిర్వహించుచున్నట్లు తెలిపారు. పూరి లోని పండుగ వాతావరణం అంతా ఆ గ్రౌండ్స్ నందు వెల్లివిరియగా నిజమైన సంక్రాంతి అంటే ఏమిటో ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా రూపొందించిన కార్యక్రమాలు చూపరులను విశేషంగా అలరించాయి. అలాగే చిన్నారులు వేసిన సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వచ్చిన ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగ యొక్క అనుభూతిని పొంది వెళ్లారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి కృష్ణవేణి, కరస్పాండెంట్ వై లక్ష్మణ కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'సుమేధ'లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధా హై స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు వాటిని ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాంబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మశీలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మశీ కళాశాల, ఇన్టాచ్ గుంటూరు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపినట్లు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాల ఆవరణలో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేటట్లుగా విద్యార్థినీలు వేసిన ముగ్గులు, బొమ్మల కొలువు, పతంగులు ఎగురవేసే పోటీలు, భోగి మంటలు, సాంప్రదాయ వస్త్రధారణలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బంటుమిల్లి : సంక్రాంతి అంటేనే సంస్కృతి సంప్రదాయాలు అని అలాంటి సంప్రదాయాలను చిన్నతనం నుండి విద్యార్థులకు తెలియఎ రిచే విధంగా చర్యలు తీసుకుంటున్న కొమ్మారెడ్డి స్కూల్ యాజమాన్యానికి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అభినందనలు తెలిపారు. స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ ఆవర ణలో గురువారం సంక్రాంతి సంబరా లను డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ పర్యవే క్షణలో వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితు లలో యువత నవీన పోకడలతో వెస్టన్ కల్చర్కు అలవాటు పడి మన సంస్కృతి సంప్రదాయాలను విస్మరిస్తు న్నారన్నారు. చిన్నతనం నుంచే మన సంస్కృతి పట్ల పిల్లలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటే మంచి లక్ష్యాలతో ఎదుగుతారన్నారు. ప్రస్తుత తరుణంలో అంతరించిపోతున్న గంగిరె ద్దులు, కొమ్ముదాసు, హరిదాసు, బుడ బుక్కల, సోదమ్మ లాంటి కళలను ప్రోత్సహించేలా చిన్నారులకు తెలియజే యడానికి స్కూల్ యాజమాన్యం చర్యలు తీసుకోవడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ వాటికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆయన సూచించారు. స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యా ర్థులకు, మహిళా టీచర్లకు ముగ్గుల పోటీలు నిర్వహిం చడంతోపాటు, తెలుగు మ్యాయి, తెలుగబ్బాయి ఇలాంటి పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తున్నామన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర- కంచిక చర్ల: పట్టణంలో డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు హాస్పిటల్ నందు కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్, అమరావతి కంటి ఆసుపత్రి, దుహిత దంత వైద్యశాల సంయుక్తంగా మెగా వైద్య సేవలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ శిబిరానికి డిస్ట్రిక్ట్ లైన్స్ క్లబ్ నాయకులు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి వచ్చేశారని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, దంతాలు మరియు కంటికి సంబంధించి పరీక్షలు చేశారు. ఈ మెగా మెడికల్ క్యాంపుకు ఆంధ్ర హాస్పటల్ యాజమాన్యం తమ వంతు సహకారానికి కృషి చేసిన డాక్టర్ కామినేని అచ్యుతరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్యాంపుకు సహకరించిన సహచార మిత్రులందరికీ డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనతో భవిత మెరుగు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యా ర్థుల ఆలోచన లకు తగిన విధంగా వైజ్ఞానిక ప్రదర్శనల ఏర్పాటుతో వారి భవితను మరింత మెరుగుపరిచే అవకాశం ఉందని స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడా మోహనరావు అన్నారు. విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి, పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు భావి అవసరాలకు అనుగుణంగా తమలోని ఆలోచనలను ఈ ప్రదర్శనల ద్వారా చూపే ప్రయత్నం చేస్తారని, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించటంతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంద న్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు మేడా శ్రీహర్ష, దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

విశాలాంధ్ర-గన్న వరం: ఎనికెపాడు శివాలయం సెంటర్ తాడిగడప వంద అడుగుల రోడ్డు సర్కిల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం 12:30 గంటల సమయంలో మామ కోడలు ఇద్దరూ బైక్‌పై వస్తూ రోడ్ క్రాసింగ్ చేస్తుండగా అటుగా వస్తున్న టిప్పర్ లారీ అతివేగంతో బైకును ఢీకొంది. బైకు లారీ కిందపడి కోడలు ఎర్రం శెట్టి సుష్మ (22) స్పాట్‌లోనే మరణించారు. మామకు కాలు విరిగింది. ఎనికేపాడు వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: లక్ష్మీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సదుపాయాలపై చికిత్స పొందుతున్న రోగులను ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన మౌలిక వసతులు గురించి వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాంజలిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పెడన : స్థానిక మఠం వీధి, పెడన కళాంజలి హై స్కూలులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల అందరికీ వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భోగి పండ్లు పోశారు. చిన్నారులు ఆరోగ్యంగా, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం హైస్కూల్ విద్యార్థినులకు రంగవలుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 42 మంది విద్యార్థులు పాల్గొనగా వారు వేసిన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ పోటీలలో ఆర్.శివ సాయి ప్రసన్న (తొమ్మిదో తరగతి)ప్రథమ బహుమతి సాధించగా, ఎ.హాసిని దుర్గ (తొమ్మిదో తరగతి) ద్వితీయ బహుమతి సాధించింది. పి.కుసుమ (10వ తరగతి) తృతీయ బహుమతి సాధించగా, బి.మల్లిక (8వ తరగతి)ప్రోత్సాహక బహుమతి సాధించింది. కరస్పాండెంట్ కె.ప్రసన్నలక్ష్మి విజేతలైన విద్యార్థులను అభినందించి, బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపల్ కె.దిలీప్ కుమార్ తెలియజేశారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-గన్న వరం: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం వారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభా పురస్కారాలు 6,7,8,9, తరగతులు విద్యార్థులకు మొదటి స్థానము మరియు ద్వితీయ స్థానము సాధించిన విద్యార్థులకు రూ.1000 నగదు బహుమతి ప్రశంసా పత్రము మెమెంటో ద్వితీయ స్థానం వారికి 500 రూపాయలు నగదు మరియు ప్రశంసా పత్రములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దావాజీ గూడెం, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు గన్నవరం, జడ్పీహెచ్ఎస్ బాలురు గన్నవరం, జడ్.పి.హెచ్.ఎస్ గొల్లనపల్లి, జడ్పీహెచ్ఎస్ సూరంపల్లి , డాక్టర్ బి ఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాల, వీరపనేని గూడెం మరియు జడ్పీహెచ్ఎస్ వీరపనేని గూడెం లలో పురస్కారాల అందజేయు కార్యక్రమం నిర్వహించడమైనది, ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి కార్యదర్శి కర్రావరప్రసాద్ సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు, మానవతా విద్యా డైరెక్టర్ సయ్యద్ లాల్, సభ్యులు గన్నే వెంకట్రావు, పలగాని శివాజీ మరియు వడ్లమూడి వెంకటేశ్వరరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-వీరులపాడు: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. మండల కేంద్రం జుజ్జూరు లో గల జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలునందు గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ కోటేరు లక్ష్మి వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతిని ధులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి దేవి, తహసిల్దార్ షేక్ హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమి యర్‌గా జీ వినియోగదారులకు సరికొత్త కార్యక్రమాలను సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలి పారు. ఈ నెల 11 వ తేదీ సాయం త్రం 6 గంటలకు విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం సినిమాను, 12వ తేదీ సాయంత్రం 5. 30 గంటలకు పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను, 13 వ తేదీ మధ్యా హ్నం 12 గంటలకు సంక్రాంతి సంబ రాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్ర మాలను ప్రసారం చేయనున్నా మన్నారు. కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు ' విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పాల్గొని అభి మానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని జీ తెలుగు అందిస్తోంద న్నారు. ఈ సినిమా చూసే ప్రేక్షకు లకు జీ తెలుగు వాచ్ అండ్ విన్ కాంటెస్ట్ ని నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా %www.kalkionzeetelugu. zee5.com% లో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చన్నారు. సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమం లో యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీముల్గా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారన్నారు. సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడాలన్నారు

సిలికానాంధ్రకు అనాస్తీషియా వర్క్ స్టేషన్ బహూకరణ

విశాలాంధ్ర-కూచిపూడి: రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని సాయి ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ప్రముఖ యూరా లజీ వైద్య నిపుణులు డాక్టర్ వేములపల్లి జగన్మోహనరావు (అమెరికా) గురువారం ఏడులక్షల రూపాయలు విలువ చేసే అనాస్తీషియా వర్క్ స్టేషన్‌ను బహుకరించారు. ఆపరేషన్ థియేటర్లో వినియోగించే ఈ పరికరాన్ని బహుకరించిన ఆయనను వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, వైద్య నిపుణులు సలహా మండలి సభ్యులు అభినందించారు.

రేపు రంగవల్లుల పోటీలు

విశాలాంధ్ర-గన్నవరం: సంక్రాంతి సందర్భంగా ఆర్జె7 మీడియా మరియు మల్లికార్జున విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 11న మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామని ఆర్జె మీడియా ప్రతినిధి హరీష్ తెలిపారు. మహిళలు ఈనెల 9లోపు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు, తృతీయ బహుమతి రూ.3500 ఇస్తున్నా మని తెలిపారు. ఎం.నరేంద్ర 9441812694కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. రంగులు మహిళలే తెచ్చుకోవాలన్నారు.

12న ఉచిత షుగర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి: రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయంలో ఈనెల 12న డయాబెటిక్ ఉచిత వైద్య శిబిరం తోపాటు అవగాహన సదస్సు నిర్వ హిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో షుగర్ వ్యాధికి సంబంధించిన అన్ని సమస్యలను డాక్టర్ బి.ఆషాజ్యోతి పరీక్షించి వైద్య సేవలు అందిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ప్రముఖ యూరో లజీ వైద్య నిపుణులు డాక్టర్ వేములపల్లి జగన్మోహ న్రావు(అమెరికా) షుగర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహిస్తారని, ప్రజలు వినియోగించుకోవాలని జొన్నలగడ్డ హనుమకుమార్ కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తారని మరిన్ని పూర్తి వివరాలకు 9121901919, 9121902929 నెంబర్లను సంప్రదించాలని కోరారు

13న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి: రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం, మొవ్వ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఈనెల 13న భోగి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సంజీవిని వైద్యాలయం ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొంటారని, విజేతలకు మొదటి మూడు స్థానాలకు నగదు బహుమ తులుగా రూ5 వేలు, 3 వేలు, 2 వేలు అందజేస్తామని, ప్రతి మహిళకు బహుమతులు అందజేస్తామని ఆసక్తిగల వారు 9121901919, 08671-251251 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు

అయ్యప్పల విరుముడి ఉత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అయ్యప్ప దీక్షాపరుల విరుమడి ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలతో సుమారు వంద మంది అయ్యప్ప దీక్షాపరులు విరుముడులను స్వీకరించారు. అనంతరం దేవాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ మీదుగా సెయింట్‌థెరిస్సా పాఠశాల వరకు భక్తులతో కలిసి ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నసమారాధన నిర్వహించారు.

గోదాములను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలి : రావి

విశాలాంధ్ర - గుడివాడ : గిడ్డంగుల సంస్థలో ఉన్న గోదా ములను పూర్తిస్థాయిలో వినియోగంలో తీసుకోచ్చేల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడికి విన్న వించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్యన్ రావి వెంకటేశ్వరరావు గురువారం రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చం నాయుడు కార్యాలయంలో ఈ మేరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న గోదాములు తక్షణమే వినియోగంలో వచ్చేల అధికారులు ఆదేశిస్తామని హమి ఇచ్చారు.

గ్రీన్ ప్రొఫెషనల్ స్కిల్స్‌లో శిక్షణ

ఏపీలో 50వేలకు మంది యువతకు

విశాలాంధ్ర -విజయవాడ ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో 50 వేలకు పైగా యువతకు గ్రీన్ ప్రొఫెషనల్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు వన్ ఎం వన్ బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ ముందుకు వచ్చింది. దేశంలోనే తొలిసారిగా ఈ సెంటర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. యునైటెడ్ నేషన్స్ గుర్తింపు పొందిన (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ ఫౌండేషన్ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ తో కలిసి రాష్ట్రం లో గ్రీన్ స్కిల్స్ అకాడమీ క్యారీర్ రెడీనెస్ సెంటర్‌ను ప్రారంభించింది. దేశం విస్తరిస్తున్న గ్రీన్ ఎకానమీ కోసం యువ ప్రొఫెషనల్స్‌కు అవసరమైన గ్రీన్ స్కిల్స్ కేర్ రీడీనెస్ శిక్షణను అందిస్తుంది. పర్యావరణానికి అనుకూలమైన నైపుణ్యాలను కల్గి ఉండటన్నే గ్రీన్ స్కిల్స్ అంటారు. పునర్వినియోగ ఉత్పత్తులు తయారు చేయడం, పునరుత్పాదక శక్తి వనరులను నిర్వహించడం వంటి వాటిపై శిక్షణ ఇవ్వనున్నారు. 18 సంవత్సరాలు పైబడిన యువతకు గ్రీన్ ఉద్యోగాలు, వ్యవస్థాపకత అవకాశాలలో రాణించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, అనుభవాలను అందిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా 1యం1బి ఈ-వ్యర్థ నిర్వహణ, పునరుద్ధరణ శక్తి, ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్థిరమైన వ్యవసాయం వంటి రంగాలలో ప్రాక్టికల్ శిక్షణను అందిస్తుంది. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి డిజిటల్ స్కిల్స్ శిక్షణతో పాటు కమ్యూనికేషన్, లీడర్ షిప్ మరియు క్రిటికల్ థింకింగ్ వంటి ప్రొఫెషనల్ స్కిల్స్ నేర్పిస్తుంది, తద్వారా విద్యార్థులకు ఉద్యోగాలు మరియు ఇంటర్న్షిప్ అవకాశాలు లభిస్తాయి.

సీపీఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలి: గూడపాటి

విశాలాంధ్ర - గుడివాడ : వందేళ్లుగా పేదల పక్షాన పోరాటాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీపీఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద శత వార్షికో త్సవ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా గూడపాటి మాట్లాడుతూ కార్మిక కర్షక, పేదల పక్షపతిగా నిలి చిన సీపీఐ శత వార్షికోత్సవం ప్రతి పట్టణం, పల్లేల్లో ఘనంగా ఏడాది పాటుగా నిర్వహించాలన్నారు. పెత్తం దారుల కబంధ హస్తలల్లో మగ్గిపోయిన రైతనకు సొంత భూమిని పోరాటాలు ద్వారా సాధించుకోవడం, కార్మికుల హక్కుల సాధనకు కృషి ఇలా ఎనోన్నో పోరాటాలు చేసి నిలిచిన సీపీఐకి మళ్ళి పూర్వ వైభవం తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజ వర్గ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, విద్యార్థి సంఘ నాయకులు సాధిక్, ఏఐటీ యూసీ నాయకులు కె.వెంకన్న, జి.శేషు, జోజి, మురళీ, భోషయ్య, దుర్గారావు పాల్గొన్నారు. సభ్యులు బేతపూడి సునీత, కంచర్ల మేరిమ్మ, పొట్ల సంతోషమ్మ, నిర్మలజ్యోతి, భవానీ తదితరలు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర - విజయవాడ: ఆల యాల్లో వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నటు కలెక్టర్ జి.లక్ష్మీశ్ల తెలిపారు. కలెక్టర్ జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబుతో కలిసి వివిధ ఆలయాల ఈవోలు, దేవా దాయ, రెవెన్యూ, పోలీస్ తదితర సమ న్వయ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి దర్శనాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు సులభంగా దర్శనాలు జరిగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. వేదాద్రి నరసింహ స్వామి ఆలయం, నెమలి శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం, విజయవాడ బ్రాహ్మణ వీధి, లబ్బీపేట శ్రీ వేంకటే శ్వర స్వామి ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద అసౌకర్యం అనే మాట లేకుండా క్యూలైన్లు, మంచినీటి సర ఫరా, పారిశుద్ధ్యం తదితర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎస్ఐ తదితర క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పవిత్ర వైకుంఠ ఏకాదశి దర్శనాల ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవం తం చేయాలన్నారు. ఏర్పాట్లపై ప్రముఖ ఆలయాల ఈవోలతో నిరంతరం సమీక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందాలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఆలయాలను సందర్శించి పర్యవేక్షించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడించారు. పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ప్రసాదాల కౌంటర్లు తదితరాల విషయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా దేవాదాయ అధికారి పి.సీతారామయ్య, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్, వివిధ ఆలయాల ఈవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - ఘంటసాల : కోడిపందేలను నిర్వహించటం, పాల్గొనటం చట్టరీత్యా నేరమని ఘంటసాల తహసీల్దార్ బి.విజయప్రసాద్ తెలియజేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కోడిపం దాలు జరుగకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామ కమిటీ సభ్యులకు తహసీల్దార్ సూచించారు. కోడిపందాలు నిర్వహ ణకు ఎక్కడైనా పొలాలు లెవలింగ్ చేసి బరులు ఏర్పాటు చేస్తుంటే గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు సమా చారం అందించాలని పేర్కొన్నారు. ఎంపిడివో డి.సుబ్బారావు మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహించటాన్ని గ్రామస్థాయిలో గుర్తించి పోలీసు, రెవెన్యూ వారికి సమాచారం అందజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డికే.బాలాజీ ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేసి కోడి పందాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కోడిపందాలు, పేకాటను నివారించేందుకు గ్రామస్థాయి, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు కోడిపందాల నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి మనోజ్, పంచాయతీ కార్యద ర్శులు, మహిళా కానిస్టేబుళ్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతీలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గుడివాడ : రంగువ ల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంట లు, గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళ్ళు, చిన్నారుల ఆనందోత్సాహాల చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణల మధ్య విశ్వభారతీ హమ్మింగ్ బడ్స్‌లోని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతీ పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పొట్లూరి శ్రీమన్నాం ాయణ, మంజులాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంకాత్రి పండుగాను ప్రతి ఒక్కరు సంసృతి సాంప్రదా యలతో నిర్వహించాలన్నారు. అనతరం చిన్నారులకు భోగిపళ్ళు పోసి అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర - ఘంటసాల: నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని శ్రీకాకుళం లో వేంచేసి ఉన్న (ఆంధ్ర మహావిష్ణు) శ్రీకాకుళేశ్వర స్వామి దేవాలయం అత్యంత సుందరంగా ముస్తాబయింది. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ మాట్లాడుతూ నేడు శ్రీకాకుళేశ్వర స్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వ నున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు పేర్కొన్నారు ప్రతి ఒక్కరు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించి భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు ఆయనతోపాటు కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరావు పాల్గొన్నారు

రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసిన మోదీ: శివాజీ

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీ నగర్) : ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీలో ఉన్న 25 మంది ఎంపీల మద్దతు కావాలి కానీ ఏపీ ప్రయో జనాలు ఏమాత్రం పట్టవన్న సంగతి మరోసారి రుజువైందని ఏపీసీసీ ఉపా ధ్యక్షులు కొలనుకొండ శివాజీ అరో పించారు. గురువారం గాంధీనగర్‌లోని వారి కార్యాలంఓల నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని రెండు లక్షల కోట్ల అభివృద్ధి పనులంటూ గొప్పలు చెప్పుకుం టున్నారే తప్పా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని, ప్లాంట్ మరింత అభివృద్ధి చేస్తామని, మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆయన మాట వరసకు కూడా చెప్పకపోవడం దారుణం అన్నారు. గత పదేళ్లుగా మోసం చేస్తున్న వ్యక్తికి ఐదుకోట్లమంది ఆంధ్రులు అఖండ మెజారిటీ కట్టబెట్టిన టీడీపీ,జనసేన అధినేతలు సాగిల పడటం దురదృష్టకరం అన్నారు. విశాఖ సభలో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ప్రధాని ఎటువంటి హామీలు ఇవ్వలేదంటే అది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అవుతుందన్నారు. మోదీ విశాఖ నగరంలో సభ పెట్టి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తామని చెప్పి వెళ్లినట్లుగా ఉంది. ప్రధాని తన సుదీర్ఘ ప్రసంగంలో బుధవారం శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల గురించి గొప్పగా చెప్పారే తప్ప పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రత్యేక హోదా గురించి ఉత్తరాంధ్ర, రాయలసీమ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీల గురిం చి మాట్లాడకపోవడం రాష్ట్ర ప్రజలను వంచించడమే అవుతుందన్నారు. విశాఖ ఉక్కును కాపాడి తీరుతామని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ గురించి మోదీకి విన్నపాలు చేశారే తప్ప, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని చెప్పకపోవడం దుర్మార్గం. ఇటీవల ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ, బీజేపీ, జనసేనలు స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటామని చెప్పి ఇపుడు మోదీ ముందు మాట్లాడలేక పోవడం దారుణం.మాటల గారడి చేసి పోవడానికి విశాఖ వచ్చి వెళ్లిన మోదీకి సాగిల పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి రాష్ట్ర ప్రయోజనాల కోసం వెంటనే ఎన్డీఏ కూటమి నుంచి బయటకు రావాలని కాంగ్రెస్ పార్టీ తరుపున తాను డిమాండ్ చేస్తున్నా అన్నారు.

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు గురువారం 9వ రోజు కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల్లో 600 మంది అభ్యర్థు లకు గాను 289 మంది హాజరు కాగా 198 మంది మెయిన్స్ కొరకు అర్హత సాధించగా 91 మంది డిస్ క్వాలిఫై అయ్యారు. అబ్యర్థులతో వారి ఆరోగ్య పరిస్థితులపై మరియు ఈవెంట్స్ కొరకు చేసిన ప్రిపరేషన్ పై స్వయంగా ఎస్పీ ఆరా తీసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. దేహదారుఢ్య పరీఓలకు హాజరయ్యే అభ్యర్థులు అధిక ఒత్తిడి, ఎండవలన వారి శరీరం డిహైడ్రేషన్ కు గురి కాకూడదనే ఆలోచనతో ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్పీ గంగాధర రావు స్టాల్ ను అందుబాటులో ఉంచారు. ఈ స్టాల్ నందు కొబ్బరినీళ్ళు, ఓఆర్ఎస్, గ్లూకోస్ వంటి హెల్త్ డ్రింక్స్, చక్రకేళి అరటిపండ్లు అందుబాటులో ఉంచారు. ఈ సందరభంగా పిఎంటి మరియు పిఇటి పరీక్షలకు సంబంధించి అభ్యర్థుల్లో సందేహాలు లేకుండా అన్ని పరీక్షల గురించి క్లుప్తంగా వివరించడమే కాక లాంగ్‌జంప్ చేసే సమయంలో పాటించవలసిన టెక్నిక్స్ గురించి సూచనలు చేశారు. 600 మంది అభ్యర్థులకు గాను గురువారం 289 మంది బయోమెట్రిక్ కు హాజరయ్యారని, వీరిక సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహిచిన అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600 మీటర్లు పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సంబందమైన సమస్యలున్న అభ్యర్థులు ఎస్పీ గార్కి విన్నవించుకొని చివరి తేదీ 20-1-2025 లోపు ఈవెంట్ చేయడానికి అనుమతి పొందే అవకాశాన్ని కల్పించారని, అభ్యర్థులు తమ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పరీక్షలల్లో పాల్గొనవలసినదిగా తెలిపారు. అభ్యర్థులు తమ శరీరం డీహైడ్రేషన్ కాకుండా శీతల పానియాలు తగినంత సేవించవలసినదిగా ఎస్పీ ఆర్. గంగాధర రావు తెలిపారు.

పోరాట యోధుడు చలం

విశాలాంధ్ర-విజయవాడ రూరల్: సమాజం అసమానతలపై చలం అనుక్షణం పోరాడాడని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం రామోజీరావు సాహితీ వేదికపై గుడిపాటి వెంకట చలం రచించిన 'అమీనా', 'వివాహం', 'అరుణ', 'దైవమిచ్చిన భార్య' నవలలను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చలం మాటలు కుంచెం, కత్తి, తుఫానులాంటి మాటలతో సమాజాన్ని మార్చేందుకు ప్రయత్నించాడని చెప్పారు. ఆయన రచనలు చదువుతుంటే శరీరంలోకి కొత్త నెత్తురు ఎక్కుతున్నట్లు ఉంటుందని చెప్పారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ చలం రచనలను అధ్యయనం చేయడం, వాటి గురించి మాట్లాడుకోవడం ఒక ఉత్తేజకరమైన కార్యక్రమం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన డా. వావిలాల సుబ్బారావు మాట్లాడుతూ సమాజానికి చలం రచనలు ఎప్పటికీ అవసరమేనన్నారు. చలం జీవితంలో ఒక రకమైన సమస్యకో, ఒక రంగానికో పరిమితమైనవాడు కాదన్నారు. అందుకే అమరావతీ పబ్లికేషన్స్ వారిచే ఈ రచనలు పునర్ముద్రింపజేశామని చెప్పారు. కార్యక్రమంలో రచయిత్రి గోటేటి లలితాశేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-నరసరావుపేట : నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలోని కాలువపై జంగిల్ తొలిగించి, పూడిక తీత, గట్ల పటిష్టతకు, లస్కర్ల సిబ్బంది కొరత సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులికూరి కాంతారావు, వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి అన్నారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్స్‌లతో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించారు.

విద్యుత్ టారిఫ్ రేట్లను పునఃపరిశీలించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : రైల్వే ట్రాక్షన్ కోసం ప్రతిపాదిత విద్యుత్ టారిఫ్ రేట్లను పునఃపరిశీలించాలని దక్షిణ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సీ)కి రైల్వే ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సిహెచ్ దినేష్ రెడ్డి అభ్యర్థనను సమర్పించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీల సమీక్షలో భాగంగా విజయవాడలో ఏపీఈఆర్సీ నిర్వహించిన ప్రజా సంప్రదింపుల సమావేశంలో ఈ ప్రతిపాదన చేశారు. ఏపిడిఐఎస్సీ ఓఎమ్‌లు ప్రకటించిన నట్లు పెరిగిన టారిఫ్‌లు వలన భారతీయ రైల్వేల నిర్వహణ ఖర్చులను గణనీయంగా పెంచుతాయని సూచించారు. దాని వలన ఆంధ్రప్రదేశ్‌లో విద్యుదీకరణ ప్రాజెక్టుల పురోగతికి,రైల్వే లైన్లను మూడు నుండి నాలుగు రెట్లు పెంచడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలను పెంచుకోవటానికి అవరోధంగా మారుతుందన్నారు. సరసమైన ప్రజా,వస్తువుల రవాణాలో

కీలక పాత్ర పోషిస్తున్న భారతీయ రైల్వేలు, ప్రభుత్వంతో కలిసి 100% విద్యుదీకరణను సాధించడానికి కట్టుబడి ఉంది. భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలు అయినప్పటికీ అధిక ప్రతిపాదిత టారిఫ్ రేట్లు ఈ కార్యక్రమాల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న కార్యాచరణ సామర్థ్యం,స్థిరత్వాన్ని పెంపొందించడానికి రైల్వేలు చేస్తున్న ప్రయత్నాలకు సవాలుగా నిలుస్తుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ తన సుంకాల విధానాలను పొరుగు రాష్ట్రాలతో సమం చేయవలసిన అవసరాన్ని గుర్తించాలన్నారు. రైల్వేలు సమర్పించిన డేటా ప్రకారం తెలంగాణ రూ.7.13 కంటే ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత యూనిట్ ధర రూ.7.89తో ఎక్కువగా ఉంది. కర్ణాటక, మహారాష్ట్ర,రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని రేట్లు రూ.6.10 నుండి రూ.6.60 మధ్య ఉన్నాయి. ఓపెన్ యాక్సెస్ ఏర్పాట్లు ద్వారా స్థిరమైన చెల్లింపు రికార్డుతో బల్క్ కన్స్యూమర్‌గా దాని స్థితిని గుర్తించేందుకు, ఒడిషాలో అందించే 1% రాయితీ మాదిరిగానే నెలవారీ రాయితీని ప్రవేశపెట్టాలని కూడా రైల్వే ప్రతిపాదించింది. ఈ సందర్భంగా విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ మాట్లాడుతూ విజయవాడ డివిజన్ మా ప్రయాణికులకు సమర్థవంతమైన, సరసమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. అయినప్పటికీ, ప్రతిపాదిత టారిఫ్ రేట్లు మా ఖర్చు-సమర్థత కార్యక్రమాలకు గణనీయమైన సవాలుగా ఉన్నాయి. తాము ఏపిఈఆర్సీని మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ రైల్వేలు, ఇంధన రంగం రెండింటికి మద్దతు ఇచ్చే పరస్పర ప్రయోజనకరమైన పరిష్కారం కోసం పని చేయాలని తాము కోరుతున్నాము.

సీపీఐ నేత ప్రేమ్‌కు పరామర్శ

విశాలాంధ్ర-ఉయ్యూరు: సీపీఐ నేత ప్రేమ్ కుమార్‌ను ఆ పార్టీ సీనియర్ నేత వెలగపూడి ఆజాద్ పరామర్శించారు. కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లుకు చెందిన యువజన సంఘం నేత బండి ప్రేమ్ కుమార్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాదంకు గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని ఆజాద్ అడిగి తెలుసుకున్నారు.

'వివా'లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పెదకాకాని : తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ నేపథ్యం ప్రతిభంబించేలా వివా ది స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగ వల్లులు, గొబ్బెమ్మలు, గద్దివాములు, దాన్యపు బస్తాలతో వివా పాఠశాల ప్రాంగణం సంక్రాంతి శోభ సంతరిం చుకుంది. వివా వీవీఐటీ సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అరుణప్రియ దంపతులు భోగి మంటలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిన్నారులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్టీ కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ సరళ తదితరులు పాల్గొన్నారు.

పది వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు కృషి: కొనకళ్ల

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఏపీఎస్ ఆర్టీసీలో పది వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. గురువారం అవనిగడ్డలో ఆర్టీసీ డిపోకు నూతనంగా సమకూరిన రెండు రాయచూర్ సూపర్ లగ్జరీ బస్సులు, ఒక భద్రాచలం ఎక్స్ ప్రెస్ హైర్ బస్సును చైర్మన్ నారాయణ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి ప్రారంభించారు. బస్సులకు ప్రత్యేక పూజలు చేసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో పది వేల ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కృషి

చేస్తున్నామని, ఇప్పటికే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇక నుంచి కొనే బస్సులన్నీ ఎలక్ట్రిక్ బస్సులే కొనుగోలు చేస్తామన్నారు. ఈ సంక్రాంతికి తెలంగాణతో పాటు పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చే వారి కోసం 7,200 ఆర్టీసీ బస్సులు ఎలాంటి అదనపు చార్జీలు పెంచకుండా సాధారణ చార్జీలకే స్పెషల్ బస్సులు ఏర్పాటు చేస్తామ న్నారు. ప్రైవేట్ బస్సుల దోపిడీకి గురి కాకుండా ఆర్టీసీ బస్సులు వినియోగించుకో వాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మంత్రుల బృందం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించి పథకం అమలు తీరుపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచి త ఆర్టీసీ ప్రయాణ పథకం అమలు కోసం పెరిగే మహిళా ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీలో నూతన బస్సులు, ఏడు వేల మంది సిబ్బంది నియామకానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. 27 సంవత్సరాలు ఆర్టీసీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షునిగా పని చేసిన తనకు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు.

టీజీబీసీఎల్‌కు యునైటెడ్ బేవరేజెస్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర-విజయశాడ: తెలంగాణలో గణనీ యంగా పేరుకుపోయిన నష్టాలతో పాటుగా కొనసాగుతున్న నిర్వహణ నష్టాల కారణంగా తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సరఫరాలను వెంటనే నిలిపివేయాలని తాము నిర్ణయించుకున్నామని యునైటెడ్ బేవరేజెస్ లిమిటెడ్ ప్రతినిధి బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తమ ఉత్పత్తులకు అందించే బీర్ ధరలలో పెరుగుదల లేదని, దీని ఫలితంగా నష్టాలు పెరిగిపోయి, ప్రతి బీర్‌నూ నష్టానికి విక్రయించాల్సి రావటంతో, తమ కార్యకలాపాలను కొనసాగించడం భరించలేని దిగా మారిందన్నారు. అదనంగా, టీజీబీసీఎల్‌కి చేసిన సరఫరాలకు గానూ బకాయిలు విపరీ తంగా పేరుకుపోవడంతో పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయన్నారు. బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) పరిశ్రమ వ్యాప్త సవాళ్లకు సంబంధించి పరిష్కారాల కోసం ప్రభుత్వానికి అనేక మార్లు అభ్యర్థనలు చేసిందని, ద్రవ్యోల్బ ణానికి తగినట్లుగా ధరల పెంపును కోరింది, కానీ దురదృష్టవశాత్తు, నేటికీ ఎటువంటి పరి ష్కారం లభించలేద న్నారు.ఈ క్లిష్ట సమయంలో తమ ఉద్యోగులకు మద్దతు ఇవ్వడానికి తాము కట్టుబడి ఉన్నామని, వారి కృషిని ఎంతో అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయానికి ఏటా రూ. 4,500 కోట్ల కంటే ఎక్కువ తమ కంపెనీ అందిస్తుంది.

పాసుపోర్టు పేరు నిమిత్తమై ప్రకటన

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, నిడమర్రు గ్రామపంచాయితీ, పోడు గ్రామానికి చెందిన **కృత్తివెంటి వెంకటలక్ష్మి** w/o. నాగ ఏడుకొండలు అను నాకు వివాహము కాక ముందు పుట్టింటి పేరుతో నా పేరు **కొత్తపల్లి వెంకటేశ్వరమ్మ** అని నేను చదువుకున్న సర్టిఫికెట్స్‌లో నమోదై వున్నది. నా వివాహము అయిన తరువాత **వెంకటలక్ష్మి**గా మార్చుకొనియున్నాను. నాయొక్క **ఆధార్ కార్డు** నెం : **317646384797**లో ఉన్న **కృత్తివెంటి వెంకటలక్ష్మి** మరియు నా స్టడీ సర్టిఫికెట్స్‌లో ఉన్న **కొత్తపల్లి వెంకటేశ్వరమ్మ** ఇరువరము ఒక్కటే వేరువేరు కాదు అని "అఫిడవిట్" లాయర్ ధృవీకరణ పత్రం ద్వారా తెలియ చేయుచున్నాను. కావున తమరు లాయర్ ధృవీకరణ పత్రము ధృవీకరించి నాకు పాసుపోర్టు ఇప్పించవలసినదిగా అధికారులను అభ్యర్థిస్తున్నాను.

V. V. INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

Seshadri Rao Knowledge Village, Gudlavalleru-521356, Krishna District, A.P. Ph: 08674-274649, 9542894455.

(Approved by PCI, New Delhi and Affiliated to JNTUK, Kakinada)

Notification for Admission into 1st B.Pharmacy under Category-B & Spot Admissions for the Academic Year 2024-25

Applications are invited for admission into 1st Year B. Pharmacy course under Category-B & Spot Admissions from the eligible candidates as per guidelines of the Secretary APSCHE. The interested candidates can appear in person with all original certificates for Category-B & Spot Admissions on 16-01-2025 at 10.00 A.M. in the college office.

VVIPS/ADVT/2025, Dt. 09-01-2025. **Secretary & Correspondent**

LOANS

విద్యా సంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ **(Deposit of Title Deed of Memorandum)** పై దీర్ఘకాలిక లోన్ 10 శాతము సాలుసరి చక్ర వడ్డీకి కావలెను. ప్రతినెల వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.

సెల్ : **89859 17897, 94402 80263.**

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, కానూరు, గౌరిశంకర్ నగర్, డో. నెం. 20 - 271 కాపురస్తులు **కోనేరు గోపాలరావు గారి భార్య కోనేరు విజయలక్ష్మి** గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా!

నా క్లయింటు ది.**06-01-2025**వ తేదీన పటమటలోని తన బంధువుల ఇంటికి వెళ్తూ తన తాలూకూ రిజిష్టరు **దస్తావేజు తేది. 27-03-2003**వ, నెం. **1014/2003**గా పటమట సబ్ రిజిష్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు మరియు **ది.18-09-1981**న **చెరుకూరు బుష్యేంద్రమణి** గారి పేరిట ఉన్న **దస్తావేజు నెం. 9338/1981**లను జిరాక్సు కాపీల కొరకు కవరులో పెట్టుకొని పటమట బంధువుల ఇంటి నుండి తిరిగి వస్తూ ఆటోనగర్ బస్ స్టాపులో బస్సు దిగి దస్తావేజులను కాపీలు తీయించు కొనుటకు ఆటోనగర్ లోని జిరాక్స్ షాపు వద్ద చూసుకొనగా సదరు దస్తావేజు కవరు కనబడలేదు. దస్తావేజులు ఉన్న కవరు కొరకు ఎంత వెతికినా కనబడలేదు. కావున **దస్తావేజులు 9338/1981 మరియు 1014/2003**లు ఎవరికైననూ దొరికిన యెడల ఈ దిగువ తెల్పిన ఫోన్ నెంబరుకు తెలియజేసినచో మాక్లయింటు వచ్చి తీసుకొనగలరు. అదేవిధంగా ఈ దస్తావేజులను ఆసరగా తీసుకొని ఎవరైనను ఎట్టి లావాదేవీలు, అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నించిన యెడల అవి నాక్లయింటును బైండ్ చేయజాలవు మరియు అట్టి వ్యవహారములకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయుడమైనది.

క్లయింటు చిరునామా:- కోనేరు విజయలక్ష్మి, భర్త కోనేరు గోపాలరావు, డో.నెం.20-271, గౌరిశంకర్ నగర్, కానూరు, కృష్ణాజిల్లా.

జి.ఎన్.స్వామి, న్యాయవాది
ఛాంబర్ నెం. 2, ఎ.ఎస్. రామారావు హాల్ బిల్డింగ్, సివిల్ కోర్టు కాంపౌండ్, గవర్నర్ పేట, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్ నెం. 9849613731

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ ఆకుల వెంకట సత్య వర ప్రసాద్, ప్రొప్రైటర్, గ్రోవెల్ సీడ్స్, విజయవాడ, యాదల ఏసుబాబు వారి వద్ద వ్యాపార నిమిత్తం చేసిన బాకీ కి సెక్యూరిటీ నిమిత్తం వారికి ఇచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధురా నగర్ బ్రాంచ్, విజయవాడ నందు మా క్లయంట్ సేవింగ్స్ అకౌంట్ నెంబరు 32327737333 తాలూకా 907886, 907887 మరియు 907888 నెంబరు వరకు గల ఖాళీ చెక్కులు 31-12-2021న ఇవ్వటం జరిగినది.

బాకీ మొత్తం చెల్లించిన తరువాత కూడా సదరు చెక్కులు ప్రో నోట్లు మా క్లయింట్‌కు వాపసు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, సదరు పత్రాలు తనకు తిరిగి ఇప్పించవలసినదిగా మా క్లయింట్ గౌరవ విజయవాడ పోలీసు కమీషనర్ వారికి స్పందన కార్యక్రమంలో 15-05-2023న ఫిర్యాదు చేయటం జరిగినది. మరియు ఆ చెక్కులను హానర్ చేయకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి స్టాప్ పేమెంట్ ఆఫ్ చెక్స్ కింద 15-05-2023 నాడు బ్యాంకు నందు నమోదు చేయటం జరిగినది. ప్రస్తుతం వివాదం విజయవాడ కోర్టు నందు పెండింగులో ఉన్నది.

మా క్లయింట్ కు చెందిన సదరు 907887 మరియు 907888 నెంబరు గల ఖాళీ చెక్కులు దుర్వినియోగం చేయుటకు ఆస్కారం ఉన్నందున సదరు చెక్కులు ఎవరు అయినా దురుద్దేశ పూర్వకముగా దుర్వినియోగ పరచటం చేసినచో సదరు వ్యక్తులు, లేదా సంస్థలు పై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. అట్టి వారు చేయు క్లయిములు మా క్లయింట్‌ను బైండ్ చేయజాలవు అని యావన్మందికి తెలియచేయడమైనది.

సతీష్ కుమార్ సంపర - అడ్వకేట్
 # 28-4-37, కాజా వెంకటేశ్వరరావు వీధి, అరండల్‌పేట, విజయవాడ-500002
సెల్ : 99493 97199

సీపీఐ శత వార్షికోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం: భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ప్రారంభ వేడుకల గోడ పత్రిక మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మోదుమూడి శ్రీహరి రావు భవనంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోలర్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, సిపిఐ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, మహిళా సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో నేడు ఎస్టీయూ జిల్లా సమావేశం

విశాలాంధ్ర-మచిలీపట్నం: మొవ్వ శ్రీమండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించు ఎస్టీయూ కృష్ణాజిల్లా 78వ వార్షిక మధ్యంతర సమావేశంకు యూనియన్ నేతలు, సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ యూనియన్ కృష్ణా జిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండలాల బాధ్యులు పాల్గొంటారని వెల్లడించారు.

అక్రమ సారా తయారీపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - కుత్తివెన్ను: అక్రమంగా నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ఎ.పైడిబాబు హెచ్చరించారు. గురువారం సిబ్బందితో నిడమర్రు గ్రామంలో దాడులు నిర్వహించారు. అక్రమంగా సారా తయారు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెండు లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకుని, 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే చినపాండ్రాక గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

వీపీఎస్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ: వీరమాచనేని సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం కనుల పండుగగా జరిగాయి. రంగవల్లులు దిద్ది ,గొబ్బెమ్మలు, చెరుకు గడలు , బొమ్మల కొలువు పెట్టి, భోగి మంటలువేశారు. చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగుర వేశారు. హరిదాసులు కీర్తనలు ,గంగిరెద్దులు హడావిడి,గోదాదేవి కళ్యాణం వంటి పండుగ విశేషాలను ఆయా రకాల వేషధారణలో విద్యార్థులు కన్నులకు కట్టినట్లు చూపించారు.గ్రామీణ వాతావరణం ప్రతిబింబించే విధంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య ,వైస్ ప్రిన్సిపాల్ రోజ్ మేరీ ,ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ జయలక్ష్మి పాల్గొని చిన్నారులకు భోగి పళ్ళు పోసి, ఆశీర్వదించి పండుగ యొక్క ప్రాధాన్యతను వివరించారు.

కోలాకు ముప్పాళ్ల, జంగాల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణం లోని ఇందిరా నగర్‌లో సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కోలా సీతా రామయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆయన భౌతికకాయంపై పార్టీ పతాకాన్ని కప్పారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అధ్యక్షత వహిం చారు. కోలా సీతారామయ్య మీద పలు గేయాలను ఆలపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి వీవీ జవ హర్‌లాల్, టీడీపీ నాయకులు మాట్లా డుతూ కోలా సీతారామయ్య ఎన్నో భూపోరాటాలు చేశారని, ఇందిరా నగర్ ఇళ్ల నిర్మాణంలో కోలా సీతారా మయ్య పోరాటం ఎనలేనిదని కొని యాడారు. శాఖలో ఏదైనా కార్యక్రమం చేయాలంటే కోలా సలహా లేనిదే చేసేవారు కాదని, అలాంటి గొప్ప కమ్యూనిస్ట్ నాయకులను కోల్పో వడం ఎంతో బాధాకరమని అన్నారు. నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ, అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, బొర్రా మల్లికార్జునరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఉడత శ్రీనివాస రావు, వెంకటేశ్వరరావు, కోలా వీరాంజనేయులు, గోలి వెంకటేశ్వరరావు, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడుకుందాం: సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు: మన సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం ఏకత్వ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మండలం నుంచి గాక చుట్టుపక్కల మండలాల నుంచి కూడా వందలాదిగా మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా పాల్గొన్న సౌమ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్న సమయంలో భావితరాల వారికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు, మూడో బహుమతిగా రూ. 3వేలను, మరొక ఏడు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్ బాబు,ప్రిన్సిపల్ అడపా నాగ సూర్యవతి, డైరెక్టర్ అమరనేని మనోజ్, కార్తీక్, సింధూర, శాంతి తదితరులు పాల్గొన్నారు

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రం మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలు సహించరానివని వెంటనే ఆయన్ను బర్తరఫ్ చేయాలని పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముప్ప మోహన్ రావు డిమాండ్ చేశారు. గురువారం కపిలేశ్వరపురంలో భారత రత్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాల మేరకు అంబేద్కర్‌ను అవమానించటం దేశంలో 140 కోట్ల ప్రజలను అవమానించినట్లేనన్నారు. దేశం అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతలు సమగ్రంగా ఉండాలంటే బి.జె.పి.ని తరిమి కొట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భుజంగ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాగిత సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.పాపారావు, పి.శ్రీనివాసరావు, ఎం.నాగభూషణం, లంకేశ్వర రావు పలువురు పాల్గొన్నారు.

ఫైనల్స్‌లో తమిళనాడు,కర్నాటక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : పిబి సిద్ధార్థ కళాశాల మైదానం లో జరుగుతున్న 68 వ స్కూల్ గేమ్స్ జాతీయ బాలికల వాలీ బాల్ పోటీల్లో తమిళనాడు,కర్నాటక జట్లు ఫైనల్స్ కు చేరుకున్నాయి .మొదటి సెమీఫైనల్ పోటీలో తమిళనాడు హర్యానా పై 3-0 సెట్లతో వరుస విజయాలు సాధించి ఫైనల్స్ కు దూసుకెళ్లింది. 25-14,25-12,25-16 స్కోర్ తో ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది.తమిళనాడు జట్టులో సాధన, మౌనిహ,పవిత్ర లు అద్భుత మైన ఆల్ రౌండ్ ఆటతీరు ప్రదర్శించి జట్టు విజయానికి కృషి చేశారు. సెట్టర్ నవనీత చాకచక్యం గా బంతులు వేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. హోరాహోరీ గా జరిగిన రెండో సెమీ ఫైనల్స్ పోటీలో కర్నాటక 3-0 సెట్లతొ కేరళ పై గెలుపొంది ఫైనల్స్ కు చేరుకుంది. కర్నాటక క్రీడాకారిణి లు అద్భుతమైన డిఫెన్స్ ఆటతీరు ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. కేరళ అటాకింగ్ లో రాణించినా కర్నాటక డిఫెన్స్ తో కట్టడి చేసింది.మొదటి రెండు సెట్ల ను కర్నాటక అలవోకగా గెలిచినా మూడో సెట్ గెలవడానికి చెమటోడ్చి%శ్%ది.కర్నాటక 25-18,25-16,2522 స్కోర్ తో ఘన విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. కర్నాక జట్టులో లీబ్రో అన్విత డిఫెన్స్ లోనూ అటాకింగ్ లో దిశ,హులిగమ్మ,ధృవి లో అద్భుతమైన ఆటతో జట్టుకు విజయాన్ని చేకూర్చారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు హర్యానా,కేరళ జట్లమధ్య. తృతీయ స్థానం పోటీ 10 గంటలకు ,తమిళనాడు,కర్నాటక జట్ల మధ్య ఫైనల్స్ పోటీ జరుగుతుందని చీఫ్ రిఫరీ డి.దయాకర్ తెలిపారు.

మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదపారుపూడి: అధికారులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మంచి పేరు తెచ్చే విధంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రగతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును వివరిస్తూ, ప్రజల అవసరాలు తీర్చే విధంగా అధికారులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు, మంచి జరిగే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, యుపిఆర్‌డి వంగ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పై విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గత మూడు నెలలుగా విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. కొంతమంది ప్రాణాలు గాలిలో కలసి పోయాయి, ఎట్టకేలకు ఫ్లైఓవర్‌పై విద్యుత్ దీపాలు వెలిగాయి. ఈ సమస్య పై విశాలాంధ్ర లో " బైపాస్ చీకట్లు- రాత్రి వేళల్లో ప్రమాదాలు" శీర్షికన వార్తపై ఎన్‌హెచ్ఏఐ పి.డి.లత, హైవే ఇంజనీర్ అనిల్‌తో చరవాణి ద్వారా సమాచారం తెలుకోగా సదరు సమస్య మా దృష్టికి వచ్చిందని పరిష్కారిస్తామని తెలిపారు. ఎట్టకేలకు హైవే పై లైట్లు వేశారు. కాని ఒక వైపు వేసి రెండవ వైపు వేయలేదని ప్రయాణికులు ప్రాణాలు కాపాడవల్సిన బాధ్యత హైవే అధికారులదని వుందని గోపువానిపాలెం గురజాడ మంటాడల వద్ద ప్రమాదసూచికలు ఎల్లో లైట్లు ఏర్పాటు చేయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

బరులు ధ్వంసం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: హైకోర్టు ఉత్తర్వులు, పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ సంక్రాంతి పండుగకు దాదాపు వారం రోజుల ముందు నుంచే కొందరు ఏర్పాటు చేస్తున్న బరులను పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి ధ్వంసం చేశారు. కోడిపందేల నిర్వహణ కోసం ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బరుల ఏర్పాటుకు భూమిని చదును చేయడం, ఇతర పనులు ముమ్మరం చేసిన నేపథ్యంలో ఆ వివరాలను 'పందేలకు బరులు రెడీ' పేరుతో బుధవారం విశాలాంధ్ర వెలుగులోకి తెచ్చింది. దీనిపై పోలీసు, రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి తనిఖీ బృందం గురువారం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. కొత్తూరు తాడేపల్లి, అంబాపురం, జక్కంపూడి ప్రాంతాల్లో బరుల కోసం చదును చేసిన స్థలాలను ట్రాక్టర్లతో దున్నేశారు. రామవరప్పాడు, ఎనికేపాడు రామలింగేశ్వర నగర్ ప్రాంతాల్లో బరుల ఏర్పాట్లకు మాత్రం అంతరాయం కలిగించలేదని తెలిసింది.

మాజీ సైనికులకు ప్రభుత్వ ఉద్యోగాలల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలి

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : మాజీ సైనికులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని నేషనల్ ఎక్స్ సర్వీస్‌మెన్ కో-ఆర్డినేషన్ ఛైర్మన్ కొల్లిపార నాగ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ సైనికులు కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకొలేదని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి రూ.10 కోట్లు కేటాయించారని అందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లోకేష్ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్పో రేషన్ ద్వారా తమ సమస్యలు అనేకం పరిష్క రించుకొవటానికి అవకాశం లభించిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం పరిష్కరించ వలసిన వాటిల్లో మా స్థలాలు, పొలాలు,సబార్డినేట్ సర్వీస్ కి సచివా లయ ఉద్యోగాంలో మాకు సరిగా న్యాయం జరగలేదని, కేంద్ర ప్రభుత్వం సైనిక బోర్డును 1995లో ఏర్పాటు చేసిందని, దీనికి వితంతువులు భాగస్వామ్యం అవ్వాలని, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మేము సర్వీస్ చేస్తున్నామని తమను ట్రైనీడ్ ప్రైవేట్ స్కిల్డ్ లేబర్‌గా గుర్తించాలని అన్నారు. 122 అసోసియేషన్స్ కలిసి జేఏసీగా ఏర్పడ్డామని దానిని బలోపేతం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 మంది మాజీ సైని కులకు అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన కార్యవర్గాని ప్రకటించారు. ఛైర్మన్‌గా కె.నాగరాజు, వైస్ ఛైర్మన్‌లుగా యం.శంకరరావు, ఉడిముడి రాజు, కె.నారాయణ, ఎస్.ఎన్. మూర్తి, సెక్రటరీ కె.కుమార్,కోశాధికారి జి.తిరుపతిరావు, మీడియా ఇన్‌చార్జి జె.హరిబాబు ఉన్నారు.

వైకుంఠ ఏకాదశికి ముస్తాబైనా వైష్ణవ ఆలయాలు

విశాలాంధ్ర - అవనిగడ్డ : నేడు జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పరిష్కరించుకొని దివిసీమ వ్యాప్తంగా ఉన్న వైష్ణవ ఆలయాలు ను ముస్తాబు చేశారు లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయం, మండల పరిధిలోని పులిగడ్డ శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగా సమేత అమ్మవారి ఆలయం వేకనూరులోని సంతాన వెంకటేశ్వర స్వామి వారి ఆలయా లలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వార్లు ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనం ఇచ్చేందుకు ఆయా ఆలయాలను ముస్తాబు చేశారు అందుకోసం ఉత్తరం వైపు ద్వారాలు అలంకరించి దర్శనం కోసం సిద్ధం చేశారు లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కర్ రావు కార్య నిర్వాహణ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా క్యూలైన్ ఏర్పాటు చేశాము అన్నారు అర్చక స్వామి బృందావనం వేణుగో పాలాచార్యులు స్వామివారిని అలం కరించడం ద్వారా ఉత్తర ద్వార దర్శనం చేస్తారని అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల విత్తరణ జరుగుతుంది అని చెప్పారు.

గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

విశాలాంధ్ర - అవనిగడ్డ : మోదుమూడి గ్రామంలో గత మూడు రోజులుగా ఆధ్యాత్మిక శోభ వెల్లువిడుస్తుంది మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక కార్యక్రమాలు ఈనెల 7వ తేదీ నుండి నాలుగు రోజులు పాటు నిర్వహించ తలపెట్టారు ఇందులో భాగంగా మూడవ రోజు అయిన గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో అవనిగడ్డ మండల తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో మోదుమూడి శ్రీ సీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో మొవ్వ రఘు శేఖర ప్రసాద్ భగవద్గీత ఉపన్యాసం భజన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు ముగింపు కార్యక్రమంలో శుక్రవారం సుహాసినిలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు అన్నపరెడ్డి కృష్ణ చెప్పారు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ముందుగా సీతారాముల వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బచ్చు గదాధర్ తేజస్విని ,బచ్చు జగదీష్ ప్రసాద్ పృధ్వీజ, కొండవీటి శేషబాబు పూర్ణిమ దంపతులు కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమాలను ఉమ్మడి కృష్ణాజిల్లా తిరుమల తిరుపతి దేవస్థానం కన్వీనర్ సి వి కె ప్రసాద్ ,కృష్ణాజిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రముఖ్ లింగం బసవ శంకర్రావు ,మోపిదేవి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మచార్యులు గరికిపాటి వీరాంజనేయులు పర్యవేక్షించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - అవనిగడ్డ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలను అదరహో అనేలా నిర్వహించారు సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలలో గురువారము 30 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రభవు, వెంకట్ లు ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో లింగ వివక్ష లేకుండా విద్యార్థులు అందరూ పాల్గొని విద్యార్థులు డప్పు కోలాటాలు ప్రదర్శించి భోగిమంట వెలిగించి పాలు పొంగళ్ళు నిర్వహించారు. విద్యార్థులు అందరికీ సంక్రాంతి పొంగళ్ళు అల్పాహారముగా ఇచ్చారు విద్యార్థులు అందరూ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని ప్రాచీన భారతీయ గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే సదుద్దేశంతో కార్యక్రమాల్ని విజయవంతం చేశారు. అని ప్రిన్సిపాల్ అన్నారు. అధ్యాపకులు అధ్యాప కేతర సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో అలరించారు.

శబరిమల యాత్రలో మృతిచెందిన విజయ్బబు భౌతికకాయం స్వగ్రామానికి

విశాలాంధ్ర - చల్లపల్లి : శబరిమల యాత్రలో గుండెపోటులో మృతిచెందిన ఆకుల నాగ విజయ్ బాబు భౌతికాయాన్ని స్వగ్రామమైన మోపిదేవి మండలం పెదప్రోలుకు గురువారం మధ్యాహ్నాం తీసుకువచ్చారు. పవిత్ర శబరిమల సన్నిధానంలో శరంగుత్తి వద్ద గుండెపోటులో విజయ్బాబు కన్నుమూసిన సంగతి తెలిసిందే. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సంస్థ ఆధ్వర్యంలో భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. అయ్యప్ప ధర్మప్రచార సభ సంస్థ సహకారంతో రూ.50వేల 500లను అంబులెన్స్ దారి ఖర్చుల నిమిత్తం, అంత్యక్రియల కోసం మృతుని భార్య యమునకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు శంకరాచారి, ఉపాధ్యక్షులు ముసంగి శివనాగేశ్వరరావు, జిల్లా సభ్యులు కలపాల ప్రసాద్, ప్రచార సభ సభ్యులు పాల్గొన్నారు. శబరిమల యాత్రలో విషాదం చోటుచేసుకుని అయ్యప్పదీక్షాపరుడు గుండెపోటుతో మృతిచెందటంతో స్వగ్రామం పెదప్రోలు తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రులు, భార్య, కుమారుడు, కుమార్తె ఉన్న విజయ్ బాబు చిన్నవయసులోనే ఈలోకాన్ని వీడటంతో ఆ ఇంట చీకట్లు అలుముకున్నాయి. శబరిమల యాత్రను విజయవంతంగా పూర్తిచేసుకుని వస్తాడనుకుంటే విగతజీవిగా తిరిగిరావటం పట్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

కార్తీక్ ఆర్యన్ తో స్మార్ట్ అండ్ హ్యాండ్సమ్ రీబ్రాండింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తన ఐకానిక్ మెన్స్ బ్రాండ్ అయిన ఫెయిర్ అండ్ హ్యాండ్సమ్‌కు సరికొత్త గుర్తింపును ఇచ్చేందుకు ఇమామి లిమిటెడ్ ఈ ఉత్పత్తిని స్మార్ట్ అండ్ హ్యాండ్ సమ్ గా రీబ్రాండింగ్ చేస్తున్నట్లు ప్రకటించింది. బాలీవుడ్ హార్ట్ త్రోబ్ కార్తీక్ ఆర్యన్ దీనికి కొత్త అంబాసిడర్ గా మారాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా పురుషుల సౌందర్య సాధనాల మార్కెట్లో బ్రాండ్ నాయకత్వాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, మరింత సమగ్రమైన సౌందర్య పద్ధతుల వైపు సాంస్కృతిక మార్పును ఇది స్వీకరించింది. మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలతో, నేటి యువ కులు చర్మ ఆరోగ్యానికి, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తున్నారు. స్మార్ట్ అండ్ హ్యాండ్సమ్ ఇప్పుడు వారి అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చేందుకు సిద్ధంగా ఉంది.

ఈ నెల 22న సామ్‌సంగ్ మొబైల్ ఏఐ అనుభవాల్లో తదుపరి పెద్ద ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇప్పుడు, భవిష్యత్తులో మొబైల్ ఏఐ అనుభవాల కోసం మరోసారి విప్లవాత్మక ఆవిష్కరణలను తీసుకురావటానికి సిద్ధమైనది. ఈ నెల 22న, సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. మొబైల్ ఏఐలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తున్న ఈ కార్యక్రమం సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ న్యూస్‌రూమ్ ఇండియా, సామ్‌సంగ్ యూట్యూబ్ ఛానెల్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

ఈ నెల 11న జరిగే రాష్ట్ర వడ్డెర్ల మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : వడ్డెర సమాజానికే మార్గదర్శి స్ఫూర్తిప్రాయుడు తొలితరం రేనానికి స్వాతంత్ర్య సమర యోధులు వడ్డె ఓబన్న 227వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఈనెల 11న విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వడ్డెర్ల మహాసభను నిర్వహిస్తున్నా మనివడ్డెర సంక్షేమ సంఘం & నేషనల్ బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సంఘంఫెడరేషనల్ సెక్రటరీ బత్తుల సంజీవ రాయుడు తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వమించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ వడ్డెరలను బీసీ(ఏ)నుండి ఎస్టీ జాబితాలోకి చేర్చుతా మని గతంలో చంద్రబాబును ఎన్నికల్లో హామీలు ఇచ్చారని, హామీలను నెరవేర్చాలన్నారు. గత ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ నిధులు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వమైనా కార్పొరేషన్‌కు రూ 250 కోట్లు మంజూరు చేయాలన్నారు. వడ్డెర్లకు రక్షణ చట్టం కావాలని, గనులలో క్వారీలలో, 25 శాతం వడ్డెర్లకు రిజర్వ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ఎలక్షన్లలో వడ్డెరలు ఈ ప్రభుత్వ విజయానికి కృషి చేశామని అందుకు ప్రతిఫలితంగా ఎస్టీ జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపి బిల్లు పాస్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాల న్నారు. నామినేషన్ పద్ధతిన 15% పనులు రిజర్వ్ ప్రభుత్వ పనులు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా తాము 40 లక్షల మందిని ఉన్నామని, గనుల్లో చనిపోయిన వారికి చనిపోయిన వారికి ఉచిత బీమా కింద 10 లక్షలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ఇలాంటి బ్యాంకు హామీలు లేకుండా మాకు రుణాలు మంజూరు చేయాలనికోరారు. వడ్డెర సంఘం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు, వేముల అంకేశ్వరరావు, ఉప్పు రాంబాబు, ఒరుసు శివ,ఒరుసు వీర భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ భవితకేంద్రం నందు ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ముందస్తుగానే సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు గురువారము భవిత కేంద్ర ంలో చిన్నారులు దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ సంక్రాంతి యొక్క విశిష్టతను సాటి చెప్పటానికి తమదైన శైలిలో హరిదాసు గంగిరెద్దు రైతు మొదలైన వేషధారణలు అలంకరించి అందరిని అలరింపచేశారు. చిన్నా రులు రంగువల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. ఎం ఈ ఓ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ చక్కటి ప్రదర్శన ఇచ్చారు అని చిన్నారులును అభినందించారు. ఎం ఆర్ సి సిబ్బంది ఐ ఈ ఆర్ టీ లు నాగదుర్గ, నాగమణివిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులతో ముచ్చటించారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- గుంటూరు: జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జీ వినియోగదారులకు సరికొత్త కార్యక్రమాలను సిద్దమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం సినిమాను, 12వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను, 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమాలను ప్రసారం చేయనున్నామ న్నారు. కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్ర మంలో జీ తెలుగు తారలతో పాటు 'విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావి పూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని జీ తెలుగు అందిస్తోందన్నారు. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు వాచ్ అండ్ విన్ కాంటెస్ట్ని నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా www.kalkion zeetelugu.zee5.comలో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరి పోయే బహుమతులు గెలవచ్చన్నారు. సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమం లో యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారన్నారు. సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడాలన్నారు.

నేడు ఆలయాల్లో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణానది అవతలి ఒడ్డునున్న మట్టపల్లిలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి నేపధ్యంలో ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందని తంగెడ గ్రామ పౌరోహితుడు జానపాటి సీతారామ శర్మ తెలిపారు. అదేవిధంగా దాచేపల్లిలోని శ్రీలక్ష్మి రంగ నాయక స్వామి ఆలయ ంలో కూడా శుక్రవారం తెల్లవారుజాము నుంచి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం ఉందని ఆలయ ప్రధాన అర్చకులు కోసూరి రవికుమార్ చెప్పారు. అనంతరం ప్రధాన ఆలయాల్లోని దేవతామూర్తుల ఉత్సవ విగ్రహా లను భక్తుల దర్శనం కోసం స్థానిక బొడ్డాయి కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పోటీ పరీక్ష

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు దాచేపల్లిలో తాజాగా ప్రతిభా పోటీ పరీక్ష నిర్వహించారు. చిన్నగార్లపాడులోని అనసూయ మాతా సేవా సమితి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల ఈ పోటీ పరీక్ష పెట్టారు. వివిధ మండలాల్లో 35 ఉన్నత పాఠశాలల నుంచి 262 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో పిడుగురాళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థి ఏలూరి పూర్ణ వెంకట శ్రీనివాసరావుకు ప్రథమ స్థానం రావడంతో రూ.10 వేల నగదు బహుమతి ఇచ్చారు. అచ్చంపేట ఉన్నత పాఠశాల విద్యార్థి చలువాది సందీప్కు ద్వితీయ స్థానం రావడంతో రూ.5 వేల నగదు బహుమతి ఇచ్చారు. ఒప్పిచర్ల, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అంగడి పావని చంద్రిక, పల్లపోలు హర్షవర్ధన్ రెడ్డికి తృతీయ స్థానం రావడంతో చెరో రూ.1500 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. మరో 12 మంది విద్యార్థులకు తలా రూ.1000 చొప్పున ప్రోత్సాహక నగదు బహుమ తులు ఇచ్చారు. వారిలో కారంపూడిలో కోనేటి కావ్యశ్రీ, మాచర్లలో షేక్ సమీరా, బ్రాహ్మణపల్లిలో రమావత్ సాంబశివానాయక్, కేతవరపు హేమంత్ కుమార్, ఉప్పల అఖిల, పిడుగురాళ్లలో కొత్త జాహ్నవి లక్ష్మీ అన్నపూర్ణ, షేక్ జాస్మిన్, క్రోసూ రులో ప్రజాపతి మోహన్, జొన్నలగడ్డలో ముప్పా బిందు పూర్ణిమ, గణపవరంలో వల్లపాటి విజయ్ కుమార్, బృగబండ్లలో పోగుల కుసుమ వెంకట హరిప్రియ, గోగులపాడులో యర్రగొంట్ల నిరజిత్ కుమార్ఉన్నారు. ఈ నగదు బహుమతులను నరసరావుపేటలోని భవిష్య, నారాయణపురంలోని నోబుల్ సాయి, శ్రీ వికాస్ కళాశాల యాజమాన్యం ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు పాలేటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆతుకూరి రత్నం, కాసులనాటి శేషాద్రి, టీఎల్ఎన్ ప్రసాద్, వెన్నా నరసింహారెడ్డి పర్యవేక్షించారు.

రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు రక్షణ లేదు

విశాలాంధ్ర - వినుకొండ : బొల్లాపల్లి మండలం వెంకటరెడ్డి పురం గ్రామానికి చెందిన వకుడావత్తు దుర్గా ప్రసాద్ నాయక్ అనే వ్యక్తిని ఈ నెల 7న బొల్లాపల్లి ఎస్సై బాలకృష్ణ దారు ణంగా కులం పేరుతో దూషించి కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయాడు. అతనికి మెరుగైన సేవలకోసం నరస రావుపేట ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్నాడు. గురువారం దుర్గా ప్రసాద్ నాయక్ బాబాయి మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పొలం గట్టు దగ్గర చిన్న తగాదా జరిగిందని, అప్పుడు పోలీస్ స్టేషన్ దగ్గరకి వెళ్లగా ఎస్. ఐ బాలకృష్ణ ఇద్దరిపై కేసు కట్టడం జరిగింది. అది అంతటితో అయిపోగా మరల కొందరి ఒత్తిడితో ఈ నెల 7న అన్న కొడుకు పొలంకు నీళ్ళు పెడుతుండగా ఇద్దరు కానిస్టేబుల్లు వచ్చి స్టేషన్కి రమ్మన్నారు. నేను మా ఇంట్లోవాళ్ళకి చెప్పి వాళ్ళని తీసుకోని వస్తానండి అన్నాడు. దానికి వారు నీకు ఏంటి అంత బలుపు పిలిసినప్పుడు రారా లంబాడి నా కొ....కా అని తిట్టారని తరువాత. పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్ళి ఆ రోజు సాయంత్రం ఎస్సై కులం పేరుతో దూషిస్తూ, భుటుకాలితో మెడ మీద తన్నగా అతను స్పృహ తప్పి పడిపోయాడని వెంటనే కానిస్టేబుల్లు బొల్లాపల్లి ప్రభుత్వ హాస్పటల్కి తీసుకువెళ్ళి అక్కడ వైద్యులు విను కొండ తీసుకువెళ్ళండి పరిస్తితి విషమంగా ఉంది అనగా, వినుకొండ తీసుకువస్తు వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. మేము వెంటనే వినుకొండకి బయలుదేరి రాగా అప్పటికే పట్టణంలోని జయతి హాస్పటల్ నందు చేర్చి కానిస్టేబుల్ హాస్పటల్ బయట ఉన్నారు. మేము వచ్చే వరకు వైద్యులు ఎటువంటి వైద్యం చేయలేదు. మేము వచ్చాక ప్రైవేట్ హాస్పటల్ నందు వైద్యం చేపించుకునే స్థోమత లేక ఆ రోజు రాత్రి 12 గంటలకు వినుకొండలోని ప్రభుత్వ హాస్పటల్ చేర్పించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్య సేవలకోసం నరసరావుపేట ప్రభుత్వ హాస్పటల్కి పంపించారు. అప్పుడు మేము ఎస్సై పై కేసు పెట్టాలని పట్టణ పోలీస్ స్టేషన్కి వెళ్ళగా ఉదయం 3 గంటల సమయంలో ఇద్దరు కానిస్టేబుల్ వచ్చి ఎవరి పై కేసు పెట్టాలి అని అడిగారు మేము బొల్లాపల్లి ఎస్సై పై అనగా పోలీసులపై కేసు ఏంటి అలాగైతే మేము కేసు తీసుకోమని వెళ్ళిపోయారు. మాకు నిన్నటి నుండి కేసుపెట్టకండి అని అనేక బెదిరింపు ఫోన్లు వస్తు న్నాయన్నారు. మా అన్న కొడుకు చావుబ్రతుకుల్లో ఉన్నాడని చెప్పారు. గురువారం పల్నాడు జిల్లా వైసీపీ పార్టీ అధికార ప్రతినిధి ఎం.ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగైన బొల్లాపల్లి ఎస్సై అమాయకుల పట్ల ఈవిధంగా ప్రవర్తించడం సరికాదని, పోలీస్ వ్యవస్థ ప్రజల్లో ధైర్యాన్ని నింపాలని అది కాకుండా పోలీస్ అనగానే ప్రజలు భయపడే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బొల్లాపల్లి మండలానికి ఎస్సైగా వచ్చిన నాటి నుండి అమాయకుల పై పలుమార్లు చేయి చేసుకున్న సందర్భాలు ఉన్నాయని, ఈరోజు అమా యకుడైన ఒక డిగ్రీ చదువుతున్న యువకుడి భవిష్యత్తు కూడా దృష్టిలో పెట్టు కోకుండా ఈ విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. వెంటనే ఎస్సైని సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించి బాధితుడికి న్యాయం జరిగేలా చేయా లని ఉన్నత అధికారులని కోరడం జరిగిందన్నారు.

వైసీపీ నేతలు క్షుద్ర రాజకీయం వద్దు : చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : తిరుమలలో జరిగిన విషాద ఘటనపై మానవత్వం మరిచి విపక్ష నేత జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు క్షుద్ర రాజకీయం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. శవం కనిపిస్తే చాలు రాబందులా వాలిపోవడం ఒకటే అతడికి తెలిసిన రాజకీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తమాతో బాధపడుతున్న ఒక మహిళ ప్రాణం కాపాడాలని గేట్లు తెరిచిన సమయంలో దురదృష్ట వశాత్తు చోటుచేసుకున్న తొక్కిసలాటను చిలువలు పలువలుగా చేసి, రాజకీయ స్వార్థం కోసం రాద్ధాంతం చేయడం జగన్కు తగదని హితవు పలికారు. జరిగిన దుర్ఘటన అందర్నీ కలచి వేసిందని, అటు తితిదే, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తిరుమల తొక్కి సలాటకు సంబంధించి గురు వారం విడుదల చేసిన ప్రకట నలో వైకాపా, జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. స్వల్ప వ్యవధిలోనే ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కూడా తిరుపతికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారని, తిరుమలలో ఎలాంటి ప్రమాదాలు, అవాంఛిత ఘటనలు జరగకూడదనే ప్రభుత్వం, తితిదే ఆలోచనగా చెప్పిన జీవీ జగన్ శవ రాజకీయాలు మాత్రం మానుకోవాలని సూచించారు. జగన్, వైపాకా నేతల స్పందనలో బాధితులపై పట్టింపు కంటే రాజకీయంగా బురదజల్లాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోం దని వాపోయారు. ఊహాగానాలు, దుష్ప్రచారాలు కాకుండా విషాదానికి దారి తీసిన వాస్తవ పరిస్థితులను ప్రత్యక్ష సాక్షుల ద్వారా కూడా సీఎం చంద్రబాబు తెలుసుకున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

మాతృభాష ద్వారానే ధారణాశక్తి సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యార్థుల్లో మాతృభాష ద్వారానే ధారణాశక్తి పెంపు సాధ్యమవుతుందని పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను మనసా, వాచా, కర్మన గ్రహించాలన్నారు. విద్యార్థులు దరూ చదువులో సారాం శాన్ని గ్రహించాలని, చదివేకొద్దీ జ్ఞానాన్ని పెంచుకో వాలన్నారు. జ్ఞానంతో సమా నమైన ఐశ్వర్యం లేదన్నారు. జ్ఞానం తెలుసుకునే కొద్దీ ఔచిత్యం పెరుగుతూనే ఉంటుందన్నారు. విద్యార్థులు నిరంతరం చదు వుతూ ఉండాలన్నారు. రోజు రోజుకు జ్ఞానాన్ని పెంచుకుంటూ పోతే అను కున్న లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి సత్యాన్వేషణతో కూడిన అధ్య యనశీలి ఉండాలన్నారు. జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మీ భవిష్యత్తు బంగారంగా ఉంటుందని చెప్పారు. విద్యా ర్థులు ప్రతిరోజూ ధ్యానం చేయటం వలన ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుకో వచ్చన్నారు. ప్రతి విద్యార్థి నిబద్ధతతో మనస్సును లగ్నం చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ జీవితంలో వారి అంతిమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - వినుకొండ : ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న జీవాలయం ప్రాంగణం లోని లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు గురు వారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బాల సౌరయ్య ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ ఫాదర్. ప్రసాద్ హాజర య్యారు. ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు దనం ఉట్టిపడేలా పొంగళ్ళు పెట్టి చెరుకు గడలతో ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. అనంతరం ఫాదర్ ప్రసాద్ మాట్లాడుతూ కులమతాలకు అతీ తంగా హైందవత్వాన్ని కలుపుకుంటూ ఒక మార్గదర్శకంగా ఈ లయోలా సంస్థ అడుగులు వేస్తూ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ముందుకు నడుస్తు న్నామ న్నారు. సంక్రాంతి అంటే సంతోషం ఇంటిలిపాది ఆనందంతో నిర్వహించు కునే పండుగ అన్నారు. చిన్నారులు తెలుగు సాంప్రదాయం ముట్టిపడేలా దుస్తులు ధరించి అలరించారు. భిన్నత్వంలో ఏకత్వం చాటే విధంగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని సందడి చేశారు. చివరిగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్ రాజా, ఫాదర్ ఆంటోనీ, టి. వీర, రాజేశ్వరి, మేరీ, లక్ష్మీ శైలజ, గురవయ్య మాస్టారు, బి. ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.